WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
ఆదివారం, 27 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 120
పేజీలు: 08 | వెల: రూ.2:00



## యూఎస్ విద్యార్థులకు భారీ ఊరట

కోర్టు మొట్టికాయలతో వీసా రద్దు నిర్ణయం వెనక్కి

వాషింగ్టన్,ఏప్రిల్26(సాక్ష్యం): ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారి వీసాలు/చట్టబద్ధ హోదాను రద్దు చేస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయంపై ట్రంప్ సర్కారు వెనక్కి తగ్గింది. ప్రధానంగా ఇటీవల కోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పపట్టింది. నిర్ణయాన్ని

మిగతా 2 లో..



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం

నాగర్ కర్నూలు,ఏప్రిల్26(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం

మిగతా 2 లో..




పాదయాత్ర మొదలు పెట్టాక చాలా మంది నాతో కలిసి నడవటం మొదలుపెట్టారన్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. పాదయాత్రలో జనం సమస్యలు వినటం నేర్చుకున్నానని, ఇప్పుడు వారి సమస్యలు వినటంలో నాయకులు విఫలమయ్యారని రాహుల్ గాంధీ వివరించారు. నిన్ననే భారత్ సమ్మిట్‌లో పాల్గొనాల్సి ఉన్నా, కశ్మీర్‌కు వెళ్లడం వల్ల రాలేకపోయానని తెలిపారు. పాతతరం నాయకత్వం అంతరించిపోయిందని, రాజకీయాల్లోకి కొత్త తరం రావాలని పిలుపునిచ్చారు. కొత్త తరం భాషను రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలని సూచించారు. కొత్త తరాన్ని ప్రోత్సహించాలి, యువ నేతలను తయారు చేయాలని రాహుల్ గాంధీ తెలిపారు.

# రాజకీయాల్లోకి కొత్తతరం రావాలి

### విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం

యువత రాజకీయాల్లోకి రావాలి

- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సీఎం తదితరులు
- అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన
- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువతకోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ సమావేశంలో సీఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్ 26(సాక్ష్యం): విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2 లో..

# పాక్ మరో దుశ్చర్య

- నియంత్రణ రేఖ వెంబడి మరోసారి కాల్పులు
- భారత సైన్యం అప్రమత్తమై ప్రతిదాడులు సమర్థంగా తిప్పికొట్టిన భద్రతా దళాలు



న్యూఢిల్లీ,ఏప్రిల్26(సాక్ష్యం): జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ్భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నియంత్రణ రేఖ వెంట మరోసారి కాల్పుల కలకలం రేగింది. రెచ్చగొట్టే ధోరణితో పాక్ ఆర్మీ కాల్పులకు తెగబడింది. వెంటనే భారత సైన్యం అప్రమత్తమై ప్రతిదాడులు జరిపింది. సమర్థంగా తిప్పికొట్టింది.ఏప్రిల్ 25-26 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నట్లు రక్షణ శాఖ అధికారులు శనివారం వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంబడి పలు పోస్టుల నుంచి పాక్ ఆర్మీ కాల్పులు జరిపినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడించారు. ఏప్రిల్ 24-25 అర్ధరాత్రి వేళ కూడా పాక్ ఎల్ఓసీ వద్ద కాల్పులు జరిపింది.

మిగతా 2 లో..

### సింధూజలాల నిలిపివేత నిర్ణయం

- పాక్‌లో తీవ్ర నీటి సంక్షోభం
- తాజా పరిస్థితులపై మీమ్స్

న్యూఢిల్లీ,ఏప్రిల్26(సాక్ష్యం): పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్తాన్‌కు సింధు జలాలను సరఫరా కాకుండా నిలిపి వేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంతో పాక్ అల్లాడుతోంది. అసలే నీటి కొరతతో అల్లాడి పోతున్న పాకిస్తాన్‌కు భారత్ నిర్ణయంతో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. నీటి సరఫరా నిలిపి వేయడాన్ని పాకిస్తాన్ తీవ్రంగా తప్పుబట్టింది. నీటిని నిలిపివేయటం

మిగతా 2 లో..

## పోప్ ఫ్రాన్సిస్‌కు అశ్రునివాళి..

- అంత్యక్రియలకు హాజరైన భారత రాష్ట్రపతి
- తరలివచ్చిన ప్రపంచ నేతలు



న్యూఢిల్లీ,ఏప్రిల్26(సాక్ష్యం): రోమన్ క్యాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేలాది మంది అశ్రునయనాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమానికి సుమారు 2.5 లక్షల మందికి పైగా విశ్వాసులు, ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల

మిగతా 23 లో..

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

- తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్ 26(సాక్ష్యం): సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు.

మిగతా 2 లో..

# నేడు వరంగల్‌లో బీఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
- కేసీఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కేటీఆర్
- గులాబీమయమైన ఓరుగల్లు
- రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి
- భారీగా ఏర్పాట్లు చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

హైదరాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం): వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ

మిగతా 23 లో..



### మాజీ ఇఎన్‌సి హరిరామ్ నివాసాలపై సోదాలు

- భారీగా ఆస్తులు గుర్తించిన ఏసీబీ
- మర్ర్యాక్ ఎమ్మార్వో కార్యాలయంలోనూ సోదాలు


హైదరాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం): తెలంగాణ ఇరిగేషన్ శాఖ మాజీ ఇఎన్‌సి హరిరాం ఇంటిపై ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హరిరామ్ ఇంటితో పాటు-14చోట్ల ఉదయం 6గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. గడిచిన 11 గంటలుగా ఆయా ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. హరిరామ్ భార్య అనిత ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. నీటిపారుదల శాఖలో అనిత డిప్యూటీ-ఇఇగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించారు హరిరాం. కేందరం ఇచ్చిన నివేదిక రిపోర్ట్ ఆధారంగా ఎసిబి సోదాలు చేపట్టింది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వానికి వేదిక ఇచ్చింది. నివేదికలో హరిరాంపై పలు కీలక అంశాలు ప్రస్తావించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డట్లు-ఆరోపణలు

మిగతా 23 లో..

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్..

## దాదాపు 30 మందికి పైగా మావోయిస్టులు మృతి?

- తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలో బాంబుల వర్షం
- హెలీకాప్టర్లతో కర్రెగుట్టపై భద్రత దళాల కాల్పులు
- అధునాత ఆయుదాలతో సాటిలైట్స్, డ్రోన్స్‌ను ఉపయోగిస్తూ మావోయిస్టులపై పైనుంచి బాంబుల వర్షం కురిపిస్తున్న భద్రత దళాలు
- ఈ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం
- కర్రెగుట్టలో మావోయిస్టులను మూడువైపులా చుట్టూముట్టిన భద్రత దళాలు
- మావోయిస్టుల కోసం దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఆపరేషన్



ములుగు ప్రతినిధి ఏప్రిల్ 26(సాక్ష్యం న్యూస్): చత్తీస్గడ్ రాష్ట్రంలో మరోసారి భారీ ఎన్కౌంటర్ జరిగింది, 38 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది, తెలంగాణ %-% ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలలో కేంద్ర పాలరామిలటరీ బలగాల నేతృత్వంలో కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతుంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవ టార్గెట్ గా ఐదు రోజులుగా ఈ కూంబింగ్ కొనసాగుతుంది. మూడు రాష్ట్రాల నుండి ఇరవై వేల మంది బలగాలు ఈ ఆపరేషన్ లో పాల్గొన్నాయి. అయితే, శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు

మిగతా 23 లో..

# సంపాదకీయం

## కెసిఆర్‌కు ఆత్మవిమర్శ చేసుకునే ధైర్యం ఉందా ?

రాజకీయాల్లో విమర్శలే కాదు..ఆత్మవిమర్శలూ అవసరం. ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు సాగితేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుంది. ఎంతసేపు ఎదుటి పార్టీని తిడుతూ రాజకీయ పబ్బం గడపుకోవడం ద్వారా లక్ష్యం నెనరవేరదు. ముఖ్యంగా ఆదివారం రజతోత్సవ సభ జరుపుకోబోతున్న టిఆర్‌ఎస్ ఉరఫ్ బిఆర్‌ఎస్ వరంగల్ వేదిక నుంచి విమర్శలను పక్కన పెట్టి ఆత్మవిమర్శ చేసుకోవాలి. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేసిన పాపాలకు, వస్తున్న విమర్శలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటామని ప్రకటించాలి. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేకున్నా..బిఆర్‌ఎస్ చేసిన తప్పిదాల వల్ల అధికారం మారింది. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేశామని చెబుతున్న బిఆర్‌ఎస్ నేతలు ఈ డబ్బాకొట్టుకునే విధానాన్ని మానుకోవాలి. ప్రధానంగా కాళేశ్వరం వల్ల లక్షకోట్లు గంగపాలయ్యాయి. అందులో కెసిఆర్ కుటుంబానికి ఎంత ముట్టిందనేది వారికి తెలుసు. అలాగే ధరణితో రైతులను, ప్రజలను ఆగం చేశారు. వేలాది ఎకరాల ప్రభుత్వ, సామాన్యుల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వేలాది ఎకరాలు అప్పనగా ఎందరికో కట్టబెట్టారు. ఎన్నో భూములను తెగనమ్మారు. మియాపూర్ భూములపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నయీం డైరీని మల్లన్నసాగర్‌లో కలిపేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో పేదల భూములను, ఇళ్లను గుంజుకుని వారిని రోడ్డున పడేసి, కుక్కకు బొక్కేసినట్లు కొంత పడేశారు. వారు గౌరవంగా బతికేలా చేయలేదు. వారి ఉసురు తీసుకున్న తీరు ప్రజలందరికీ తెలుసు. లిక్కర్ బిజినెస్‌లో కవిత తలదూర్చి తెలంగాణ పరువు తీసారు. ఎదుటి పార్టీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా తమ దొడ్లో కలుపుకున్నారు. ఇకపోతే తాహతుకు మించి అప్పులు చేసి, అభివృద్ధి చేశాని నమ్మించి, బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణను చేశారు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్న పచ్చి నిజాలు. వీటికి సాక్ష్యాలు అక్కర్లేదు. ఫోన్ ట్యాపింగ్ లాంటి దగుల్బాజీ పనులు ఇంకా ఎన్నో ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం, మనుగడ సమీక్షించుకుని ముందుకు సాగాలి. ప్రజలు ఇచ్చిన అధికారన్ని ఎలా దుర్వినియోగం చేసారో గుర్తించాలి. ఇక అసెంబ్లీకి సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజుకే పరిమితం కావడం వెనకాల ఉన్న మతలబు ఏమిటో కూడా చెప్పాలి. అన్నింటి కంటే ముఖ్యంగా తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం ఎట్లా అప్పుల పాలైందో కూడా తెలియజేయాలి. కనీసం ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలోకి ఎట్లా తన నాయకత్వంలో తీసుకెళ్లారో వివరించాలి. అంతేకాదు తెలంగాణ కోసం తమ విలువైన ప్రాణాలను బలిదానమిచ్చిన 1300 మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలోని ముఖ్యమైన లక్ష్యాల్లో ఒకటి ఉద్యోగాల భర్తీ. యూనివర్సిటీల్లో కనీసం ఒక్క కొలువునైనా ఎందుకు భర్తీ చేయలేకపోయారో చెప్పాలి. తమ జేబులు నింపడానికి, తమ కుటుంబ నేతల కడుపు నింపడానికి జరిగిన ప్రాజెక్టుల అవినీతి మీద వివరణ ఇవ్వాలి. బిఆర్‌ఎస్ ఉత్థాన పతనాలు గుణపాఠ్ కావాలి. ఒక నిర్దిష్టమైన లక్ష్యం కోసం పుట్టిన ప్రాంతీయ పార్టీగా ప్రజల ఆదరణ పొందిన బిఆర్‌ఎస్ తన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. అనేక చీకటి కోణాలు. కుంభకోణాలకు కారణభూత మయ్యింది. నేలవిడిచి సాము చేసిందన్న చందంగా అసలు పాలన గాలికి వదిలి స్వార్థ రాజకీయాల కోసం చేయని తప్పు లేదు. ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, విద్యావంతులు అంతా కలసి నడిపిస్తేనే టిఆర్‌ఎస్ నడిచింది. కానీ ఇదంతా తన ఒంటిచేతి చలవని, తానే అసలుసిసలు పోరాటాన్ని చేసానని కెసిఆర్ చెప్పడం మానుకోవాలి. తెలంగాణ యావత్తూ వెంటన నడిస్తేనే కెసిఆర్ పని సులభం అయ్యింది. మలిదశ ఉద్యమానికి అనేకమంది పునాదులు వేశారు. తెలంగాణ జనసభ వంటి సంఘాలు, మారోజు వీరన్న, గాదె ఇన్నయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, కేశవరావు జాదవ్, పాశం యాదగిరి, కొల్లూరి చిరంజీవి, ప్రొ. జయశంకర్, ప్రొ. బియ్యాల జనార్ధన్, బెల్లి లలిత వంటి వ్యక్తులు తెలంగాణ ఆకాంక్షను కాపాడడానికి శక్తిమేరకు కృషి చేశారు. ఉద్యమానికి రాజకీయ ప్రతిపత్తి లభించడం అనేది రెండవసారి కేసీఆర్ రూపంలోనే లభించినా.... ప్రజల్లో రగులుకుంటున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష అన్న ఉద్యమ వేడిని కేసీఆర్ ఉపయోగించుకున్నారు. ఇవన్నీ కూడా కాదనలేని సత్యాలు. ఇవన్నీ విస్మరించి గత పదేళ్ల అధికారంలో ఉన్న కాలంలో కెసిఆర్, ఆయన చంచాలు వీరందరినీ విస్మరించి తామే వీరులం, శూరులం అని ఉద్యమకారులను చులకన చేశారు. 2001లో జలవిహార్ వేదికగా రాజకీయ పార్టీకి అంకురార్పణ చేశాక అది ముందుకు నడిచిందంటే...ప్రజల అందదదండలతోనే అన్నది విస్మరించరాదు. కెసిఆర్ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణను వాడుకున్నారు. కానీ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జయశంకర్ సార్ లాంటి వారు కెసిఆర్‌ను నమ్మి నడిపించారు. మలిదశ ఉద్యమం ఊరూరికి విస్తరించి తెలంగాణ ఆకాంక్ష మరింత పదునెక్కగలిగిందంటే అందుకు..ప్రజల్లో ఉన్న ప్రత్యేక ఆకాంక్ష మాత్రమే. ఆ సమయంలో కెసిఆర్ ఉన్నా మరొకరు ఉన్నా తెలంగాణ ఉద్యమం ముందుకు సాగేది. అయితే ఉద్యమ గమ్యాన్ని ముద్దాడేలా చేసిన ప్రజలను విస్మరించి, స్వార్థచింతనతో పాలన సాగించడం వల్లనే ప్రజలు బిఆర్‌ఎస్‌ను దూరం పెట్టారు. దీనిపై కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం గులాబీ జెండాను ప్రజలే నిలబెట్టారన్న విషయాన్ని విస్మరించి నేలవిడిచి సాము చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని, జీవితాలు బాగుపడతాయని సబ్బండవర్గాలు ఆశించి భంగపడ్డాయి. ప్రజలంతా ఇంతటి అంకితభావంతో అండగా నిలిస్తే... కేసీఆర్ మాత్రం పక్కా రాజకీయ నేతగా ఆలోచించారు. తను, తన కుటుంబమే తెలంగాణ అని భావించారు. తెలంగాణకు ఒక స్వీయ రాజకీయ శక్తి అవసరం అన్న ఆలోచన నుండి కేసీఆర్ యూటర్న్ తీసుకోవడం తెలంగాణ రాకముందే మొదలైంది. దళితుణ్ణే ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పాడు. మాట తప్పడం అనేది అధికారంలోకి వచ్చాక నిత్యకృత్యంగా మారింది. తెలంగాణ పేగుబందాన్ని తెంపుకుని అధికారం కోసం జాతీయ రాజకీయాలంటూ కొత్త పోకడలకు పోయారు. ఉట్టికి ఎగలేనమ్మ..ఆకాశానికి ఎగిరిందన్న సామెత ను రుజువు చేశారు. తెలంగాణ అంతా బంగారం అయ్యిందన్న ప్రచారం మొదలు పెట్టారు. ధనిక రాష్టరం అన్నారు. రియల్ రంగంలో అడుగులు వేశారు. పార్టీ పేరును 'భారత రాష్ట్ర సమితి'గా మార్చుకొని దేశ రాజకీయాలవైపు అర్రులు చాచి, దారుణంగా విఫలమయ్యారు. ఇంత రాజకీయ దురాశ ఉంటే ప్రజలు మాత్రం వేరుగా ఎందుకు ఆలోచిస్తారు. అందుకే కర్రుకాల్చి వాతపెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కకుండా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరింతగా వాతలు పెట్టారు. ఇవన్నీ ఆలోచన చేసుకుని ఇప్పుడు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏడాదిన్నర కాకుండానే కాంగ్రెస్ మీద అగ్గిమీద గుగ్గిలంలా లేస్తే..ప్రజలు గతాన్ని మరచి పోరు. తప్పిదానలు నెమరు వేసుకునే సమయమిది. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ రాచరికపు పోకడలకు బీజం వేశారు. తనను కలవడమంటేనే...రాజును కలిసేంత అన్న తీరుతో వ్యవహరించారు. రాజును కలిసే డోర్లు మూసుకు పోయాయి. సిఎంను కలవాల్సిన పనేముందని యువరాజు ఆక్షేపించారు. ఉద్యమం ద్వారా పోరాడి సాధించుకున్న తెలంగాణ తన జాగీరు అన్నట్లుగా నిరంకుశ పోకడలకు పోయి ఇవాళ నీతుల చెబితే వినడానికి ప్రజలు సిద్ధంగా లేరు. రజతోత్స సభలో తప్పులపై చర్చ చేయాలి. ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

## సింధూజలాల నిలిపివేత నిర్ణయం

యుద్ధానికి కాలు దువ్వటమే అంటూ మండిపడింది. మొత్తానికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించింది. అయితే, గత కొద్దిరోజుల నుంచి నీటి సరఫరా లేకపోవటంతో పాకిస్తాన్‌లోని చాలా ప్రాంతాల్లో కరువు పరిస్థితి ఏర్పడింది. తాగడానికి కూడా నీళ్లు లేకుండా అక్కడి జనం అల్లాడుతున్నారు. భారత్.. పాక్‌కు నీటి సరఫరా ఆపివేయటం, అక్కడి పరిస్థితులపై సోషల్ మీడియాలో ఫన్నీ మీమ్స్, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన వారే ఈ మీమ్స్, వీడియోలు పోస్టు చేయటం గమనార్హం. వారిపై వారే సెటైర్లు వేసుకుంటూ ఉన్నారు. ఫైజన్ అనే పాకిస్తాన్ నెటిజన్.. నీటిని ఇవ్వాలంటూ చేతులు జోడించి వేడుకున్నాడు. చాలా మంది పాకిస్థానీలు తమ పరిస్థితిని కామెడీగా ప్రపంచానికి తెలియజేస్తున్నారు. మరికొంతమంది మాత్రం బాధపడుతూ కామెంట్లు- చేస్తున్నారు. ఇండియా పాకిస్తాన్ మీద బాంబు వేస్తే.. ఇంతటితో గొడవ ముగుస్తుందని ఓ పాకిస్తానీ నెటిజన్ కామెంట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తానీల వీసాలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. సాధారణ వీసాల గడువు రేపటితో తీరనుంది. మెడికల్ వీసాల గడువు 29 వరకు ఉంది. గడువు తేదీ కంటే ముందే పాకిస్తానీలు ఇండియా వదిలి వెళ్లిపోవాలని విదేశీ వ్యవహారాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తానీలు తమ దేశానికి క్యూలు కట్టారు. సరిహద్దు దగ్గర పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కిలోమీటర్ల వరకు లైను ఉంది. అందరూ తమ తట్టా బుట్టా సర్దుకుని పాకిస్తాన్ వెళ్లిపోతున్నారు. భారత్ తీసుకున్న నిర్ణయంతో వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయాలోకి కొత్తతరం రావాలి

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు- వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే




గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు.

భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నాం. అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్‌ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళు న్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

# పాక్ మరో దుశ్చర్య



మొదటిపేజీ తరువాయి..

పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. దీంతో ఆ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కుతోంది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది. అలాంటి పరిణామాల వేళ సరిహద్దుల్లో కాల్పులు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. మరోవైపుస పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ముస్లింలు శుక్రవారం ప్రార్థనల అనంతరం ప్రదర్శనలు చేపట్టారు. చేతికి నల్లరంగు బ్యాండ్లు ధరించి నిరసన తెలిపారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాజా దాడి నేపథ్యంలో పాక్‌పై దౌత్యపరంగా, సైనికపరంగా కఠిన చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు- పహల్గాంలో దాడికి పాల్పడిన వ్యక్తులు తమను తాము ముస్లింలుగా చెప్పుకొంటున్నప్పటికీ వారి చర్య ఇస్లామ్ మతానికి పూర్తి విరుద్ధమైనదని దిల్లీలోని చారిత్రక జామా మసీద్ షాహీ ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారీ వ్యాఖ్యానించారు. మరోవైపు పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో భద్రతా బలగాలు ముమ్మరంగా వేట కొనసాగిస్తున్నాయి. ఉగ్రవాదులు, వారికి సహకరిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని అనంతనాగ్ జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పటివరకు సుమారు 175 మంది అనుమానితులను విచారణ కోసం అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.అనంతనాగ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు, సైన్యం, ఇతర భద్రతా దళాలు సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఉగ్రవాద కార్యకలాపాలకు సహకరిస్తున్న నెట్‌వర్క్‌లను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానితుల విచారణ ద్వారా కీలక సమాచారం రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లా అంతటా భద్రతను మరింత పటిష్టం చేశారు. అనుమానాస్పద కదలికలను పసిగట్టేందుకు, ప్రజా భద్రతకు భరోసా ఇచ్చేందుకు అదనపు మొబైల్ వెహికల్ చెక్ పాయింట్లు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచి, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, ఆకస్మిక దాడులు, పెట్రోలింగ్‌ను తీవ్రతరం చేశారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి ప్రయత్నాన్నైనా తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నామని భద్రతా బలగాలు స్పష్టం చేశాయి. మంగళవారం పహల్గామ్ సమీపంలోని బైసరన్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో కనీసం 26 మంది మరణించినట్లు సమాచారం. ఈ దాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. దోషులను కఠినంగా శిక్షిస్తామని, ఉగ్రవాదంపై పోరాటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీసులకు తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్‌ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ- నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ- స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ-డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

## యూఎస్ విద్యార్థులకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి..

రద్దు చేసింది దీంతో ట్రంప్ సర్కార్ ఆ విద్యార్థుల లీగల్ స్టేటస్‌ను పునరుద్ధరించింది. ఈమేరకు అమెరికా ప్రభుత్వానికి చెందిన ఓ న్యాయవాది తాజాగా వెల్లడించారు. వీసాలు రద్దయిన వారిలో కొంతమంది భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే వారి చట్టబద్ధ హోదాను తొలగించినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కారణాలతో 187 కాలేజీలకు చెందిన 1200 మందికి పైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను రద్దు చేసింది. దీంతో డిపోర్టేషన్, నిర్బంధం ముప్పు పొంచి ఉండటంతో ఆ విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడగా.. కొందరు రహస్య ప్రదేశాల్లో తల దాచుకున్నారు. ఇంకొందరు క్లాసులకు వెళ్లడం లేదు. తమ వీసాల రద్దుపై విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు.. విద్యార్థుల వీసా రద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాను తాత్కాలికంగా పునరుద్ధరించింది. సాధారణంగా వీసా లేదా చట్టబద్ధ హోదా రద్దయినప్పుడు.. విదేశీ విద్యార్థుల వివరాలను పొందుపర్చే స్టూడెంట్ అండ్ ఎక్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ డేటాబేస్ నుంచి వారి వివరాలు తొలగిస్తారు. అయితే, ఈ రికార్డుల టెర్మినేషన్‌కు సంబంధించిన ట్రంప్ సర్కారు త్వరలోనే కొత్త పాలసీ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు తొలగించిన విద్యార్థుల రికార్డులన్నింటినీ తిరిగి యాక్టివేట్ చేస్తున్నట్లు- ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో ఆయా విద్యార్థులకు చట్టబద్ధ హోదా లభిస్తుందన్నారు.




## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

మొదటిపేజీ తరువాయి..

ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్‌ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై బీఆర్‌ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్‌ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్‌ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్‌ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్‌ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్‌ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

### తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు
### సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు వ్యాఖ్య

వరంగల్,ఏప్రిల్26(సాక్ష్యం): బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని



చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె-ల్గ÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్ల లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇం-టె-స్ట్ పెరిగింది అని సె-టైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

## మావోయిస్టులతో చర్చలు జరపండి

### కర్రెగుట్ట కూంబింగ్ తక్షణం ఆపేయండి
### కేంద్రానికి సీపీఐ నేత కూనంనేని వినతి

హైదరాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం): శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు పదే పదే ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ ఛత్తీస్ ఘడ్ సరిహద్దులోని కర్రెగుట్టలో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించడం సమంజసం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తక్షణమే కర్రెగుట్ట అడవులలో కూంబింగ్ నిలిపివేసి.. మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలకు అంగీకరించాలని డిమాండ్ చేశారు. వేలాది మంది సాయుధ బలగాలు చుట్టు-ముట్టి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా మారణ హోమం చేయడం సరైన చర్య కాదని ఎమ్మెల్యే కూనంనేని అన్నారు. ఇక, అణచివేత ఒక్కటే మార్గం కాదని వాటిని చర్చల ద్వారా పరిష్కరించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు మరోసారి చేసిన ప్రతిపాదనను పెడచెవిన పెట్టడం శ్రేయస్కరం కాదని సూచించారు. ఇప్పటికే మావోయిస్టులు పదుల సంఖ్యలో హతమైనట్లు- వార్తలు వస్తున్నాయి.. అలాగే, సాయుధ బలగాలు వడదెబ్బకు గురైనట్లు- సమాచారం వస్తుంది.. వీటన్నింటిని పరిగణలోకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని కూనంనేని విజ్ఞప్తి చేశారు.

## పాక్ ప్రధాని మాటలకు విలువ లేదు

### తొలుత పలహ్‌గాం ఘటనను పట్టించుకోలేదు
### కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా విమర్శలు

శ్రీనగర్,ఏప్రిల్26(సాక్ష్యం): హల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ పాశవిక ఘటనను తొలుత పాకిస్థాన్ తోసిపుచ్చిందని, భారత్‌పైనే నిందలు వేసిన విషయాన్ని గుర్తుచేస్తూ విమర్శలు గుప్పించారు. పహల్గాంలో జరిగిన ఘటనను కనీసం వాళ్లు గుర్తించలేదు. ఆ ఘటన వెనక భారత్ ఉందని మొదట ఆరోపించారు. మనపై ఆరోపణలు చేయడంలో ముందుండే వాళ్లకు ఇప్పుడేమీ చెప్పలేం. వారి ప్రకటనలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వాలను కోవడం లేదు. దురదృష్టకరమైన ఆ ఘటన జరిగి ఉండాల్సింది కాదని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాలోని మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని షెహబాజ్ షరీఫ్.. తాజా ఉద్రిక్తతలపై స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ పేర్కొనడంపై జమ్మూ కశ్మీర్ సీఎం విమర్శలు గుప్పించారు.

## అహ్మదాబాద్‌లో పోలీసుల విస్తృత గాలింపు

### 400 మందికి పైగా అనుమానాస్పదుల గుర్తింపు
### వారిలో 127మంది అక్రమ బంగ్లాదేశీయులు

గాంధీనగర్,ఏప్రిల్26(సాక్ష్యం): జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో భారత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరవ్యాప్తంగా శనివారం క్రైమ్ బ్రాంచ్ అధ్వర్యంలో ముమ్మర తనిఖీలు, సోదాలు నిర్వహించింది. అందులోభాగంగా 400 మందికిపైగా అనుమానాస్పద వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించారు. వీరిలో 127 మంది బంగ్లా దేశీయులు అక్రమంగా దేశంలో నివసిస్తున్నట్లు గుర్తించారు. విచారణ అనంతరం వారి వారి ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించామని అహ్మదాబాద్ - బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియన్ వెల్లడించారు. అహ్మదాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ వలసదారులను పట్టుకోవడానికి ఈ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు డీసీపీ సోదాహరణంగా వివరించారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దీంతో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయారాష్ట్రాల్లో నివసిస్తున్న అక్రమ వలసదారులు మరి ముఖ్యంగా పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని వారిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అహ్మదాబాద్‌లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను భారత్‌లోని పలు దేశాల రాయబారులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేసిన విషయం విదితమే.

## పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి

### తటస్థ విచారణకు తాము సహకరిస్తాం
### భారత్ నుంచి ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొంటాం
### సింధూజలాల నిలిపివేత ఏకపక్ష నిర్ణయం
### పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ప్రకటన

ఇస్లామాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం): జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూదిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు- భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు- ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే భారత పాలకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్..

మొదటిపేజీ తరువాయి..

జరిగాయి. ఈ కాల్పుల్లో 28మంది మావోయిస్టులు మరణించా రని సమాచారం. అయితే, ఈ విషయంపై ఇంకా అధికారికంగా ధ్రువీకరణ కావాల్సి



ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయి స్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలో గ్రామ ప్రజలు బయటకు రావొద్దని ఆంక్షలు విధించారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సహాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగు తుందోనని గిరిజనులు భయాందోళనకు గురవు తున్నారు. మూడు రాష్ట్రాల నుండి 20వేల మంది బల గాలు కర్రెగుట్టలో ఆపరేషన్ లో పాల్గొన్నాయి. వీరికి ఎనిమిది హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీళ్లు సరఫరా చేస్తున్నారు. మరోవైపు మావోయిస్టు కదలికలను గుర్తించేందుకు ఏరియల్ సర్వే నిర్వహిస్తున్నారు. సమాచారాన్ని భద్రతా బలగాలు గోప్యంగా ఉంచుతున్నాయి. మరోవైపు మావోయిస్టులపై కాల్పులు నిలుపుదల చేయాలని నిరసనలు, ర్యాలీలు జరుగుతున్నా యి. కర్రెగుట్టలుపై కేంద్ర బలగాల దాడులు నిలిపి వేయాలని, బలగాలను వెనక్కి పిలవాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలంటూ పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు ఖమ్మం జిల్లా కేంద్రంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అయితే, శాంతిచర్చల లేఖలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవటం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## నేడు వరంగల్‌లో బీఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

మొదటిపేజీ తరువాయి..

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద



ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్ నగరం గులబీమయంగా మారింది. ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు- సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడానికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు- చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు-, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు- చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ-ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు- చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు. అందుకు తగ్గట్టు-గానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్‌లతో జనాలను వరంగల్ సభకు తరలించనున్నారు. అయితే, చాలా రోజులుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన గులాబీ దళపతి కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై ఆయన ఎలా రియాక్ట్ అవుతారోనని అందరు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించే అవకాశం ఉందని సమాచారం.

## పోప్ ఫ్రాన్సిస్‌కు అశ్రునివాళి..

మొదటిపేజీ తరువాయి..

ప్రతినిధులు, పలువురు దేశాధినేతలు, ప్రముఖులు హాజరై దివంగత పోప్‌కు తుది వీడ్కోలు పలికారు. భారత ప్రభుత్వం తరఫున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం ఈ అంత్యక్రియలకు హాజరైంది. సెయింట్ పీటర్స్ బేసిలికా ప్రాంగణంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రార్థనలకు కార్డినల్ జియోవన్నీ బటిస్టా రే నేతృత్వం



వహించారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కార్డినల్స్, ఆర్చ్‌బిషప్‌లు, బిషప్‌లు, మత గురువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్డినల్ రే మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్ ప్రజల మనిషి అని, అందరి పట్ల విశాల హృదయంతో వ్యవహరించారని కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ చివరి క్షణం వరకు తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. "గత ఈస్టర్ ఆదివారం నాడు కూడా తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పటికీ, సెయింట్ పీటర్స్ బేసిలికా బాల్కనీ నుంచి ఆయన మనందరినీ ఆశీర్వదించిన దృశ్యం మన మదిలో చిరకాలం నిలిచిపోతుంది" అని కార్డినల్ రే పేర్కొన్నారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల జరుగుతున్న నష్టాన్ని చూసి పోప్ తీవ్రంగా కలత చెందారని, శాంతి స్థాపన కోసం, చర్చల ద్వారా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పిలుపునిచ్చారని ఆయన వివరించారు. అంత్యక్రియల ప్రార్థనల అనంతరం, పోప్ ఫ్రాన్సిస్ పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో రోమ్‌లోని 'బేసిలికా డి శాంటా మారియా మగ్గియోరే'కు తరలించారు. పోప్ ఫ్రాన్సిస్ తన వీలునామాలో పేర్కొన్న ప్రకారం, వాటికన్ గోడల వెలుపల ఈ బేసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేశారు. శతాబ్ద కాలంలో వాటికన్ వెలుపల ఖననం చేయబడిన తొలి పోప్... పోప్ ఫ్రాన్సిస్ కావడం గమనార్హం. కార్డినల్ కెవిన్ ఫారెల్ ఆధ్వర్యంలో ఖనన ప్రక్రియ పూర్తయింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జార్జ్ కురియన్, గోవా శాసనసభ డిప్యూటీ స్పీకర్ జోషువా డిసౌజా తదితరులు భారత ప్రతినిధి బృందంలో ఉన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, బ్రిటన్ యువరాజు విలియం, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్‌మర్ సహా పలువురు ప్రపంచ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా రోమ్ నగరం అంతటా 2000 మందికి పైగా పోలీసులను మోహరించారు.

## నేను ఈ దేశ కోడలును.. ఇక్కడే ఉండనివ్వండి

### సీమా హైదర్ వీడియో విడుదల

న్యూఢిల్లీ,ఏప్రిల్26(సాక్ష్యం): పహల్‌గామ్ ఉగ్ర దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం దాయాది పాకిస్తాన్ విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం విదితమే. వాటిలో భాగంలో భారత్‌లో ఉంటున్న పాకిస్తానీలను ఈ నెల 27 నాటికి దేశం విడిచి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. విదేశాంగ మంత్రిత్వశాఖ. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన కూడా విడుదల చేసింది. పాక్ పౌరులకు జారీ చేసిన వీసాలు అన్నీ ఈ నెల27తో రద్దు అవుతాయని ఎంఇఎ తెలిపింది. అయితే, మెడికల్ వీసాలపై ఉన్నవారికి మాత్రం 29 వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో పాక్ జాతీయురాలు సీమా



హైదర్‌ను దేశం నుంచి బహిష్కరిస్తారని వార్తలు వచ్చాయి. దీనిపై సీమా హైదర్ తాజాగా స్పందిస్తూ ఒక వీడియో విడుదల చేసింది. 'నేను పాకిస్తాన్ తనయను. కానీ ఇప్పుడు భారత కోడలిని' అని ఆమె తెలిపింది. తనకు పాక్ వెళ్లే ఉద్దేశం లేదని, ఆ దేశానికి తనను పంపవద్దని, భారత్‌లోనే ఉండేందుకు అనుమతించాలని సీమా ప్రధాని నరేంద్ర మోడీకి, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు విజ్ఞప్తి చేసింది. 2023లో తన ప్రియుడు సచిన్ మీనాను వివాహం చేసుకున్నప్పుడే తాను హిందు మతాన్ని స్వీకరించినట్లు- ఆమె గుర్తు చేసింది. దాయాది పాక్‌పై భారత్ అంతటా వ్యతిరేకత ఉన్నప్పటికీ సీమా హైదర్‌ను దేశంలో నివసించడానికి అనుమతిస్తారని ఆశిస్తున్నానని ఆమె తరఫు న్యాయవాది ఎపి సింగ్ చెప్పారు. సీమా హైదర్ భారత పౌరుని పెళ్లాడి, ఒక కుమార్తెకు జన్మ ఇచ్చిందని ఆయన తెలిపారు. అందుకే ఆమె పాక్ పౌరురాలు కాదని, భారత్‌ను విడిచి వెళ్లవలసిన అవసరం ఉండకపోవచ్చునని న్యాయవాది అన్నారు. కాగా, పాకిస్తాన్‌కు చెందిన సీమా హైదర్ ఆన్‌లైన్‌లో పబ్‌జి గేమ్ ద్వారా పరిచయమైన యుపికి చెందిన సచిన్ మీనా కోసం తన నలుగురు పిల్లలతో కలసి 2023 మేలో కరాచీ నుంచి భారత్‌కు వచ్చిన విషయం విదితమే. ఆమె దేశ సరిహద్దు దాటి అక్రమంగా భారత్‌లోకి అడుగుపెట్టి, ఆ తరువాత ప్రియుని పెళ్లాడింది. ఆ దంపతులు ఇప్పుడు గ్రేటర్ నోయిడాలో నివసిస్తున్నారు.

## మాజీ ఇఎన్‌సి హరిరామ్ నివాసాలపై సోదాలు

మొదటిపేజీ తరువాయి..

వెల్లువెత్తాయి. ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సి హరీరాం భారీగా ఆస్తులు కూడ పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్ లో 30 ఎకరాల్లో ఫామ్ హౌస్, హైదరాబాదులో లగ్జరీ ప్లాట్లు- గుర్తించింది ఏసీబీ.. గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం మార్కుక్ లో 30 నుంచి 100 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఆధారాలపై మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది.

## కోర్టు డ్యూటీ. కోర్టు లైజనింగ్ అధికారులతో సమీక్ష సమావేశం

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 26(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా కేంద్రంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు కోర్టు డ్యూటీ . కోర్ట్ లైజనింగ్ అధికారులతో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం అంగీకరించదగినది కాదని, ప్రతి కేసు విచారణలో చార్జ్‌షీట్లను నిర్దేశిత కాల వ్యవధిలో






న్యాయస్థానాలకు సమర్పించాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు. అలాగే కోర్టు విచారణకు సంబంధించి సాక్షుల హాజరును నిర్ధారించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందిగా స్పష్టం చేశారు. ప్రతి కేసులో సాక్షులకు విధిగా సమన్లు అందచేసి కోర్టు కి హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లతో సమన్వయాన్ని మెరుగుపరచి కేసుల పరిష్కార వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. న్యాయస్థానాల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలంటే ప్రతి అధికారి తన విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వారంట్లను అమలు చేసి అనుమానితులను/నేరస్థులను కోర్టుకు హాజరు పరచే సమయంలో వారిని సురక్షితంగా, సమయానికి న్యాయస్థానాలకు తరలించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోర్టు డ్యూటీలలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠినంగా వ్యవహరించబడుతుందని హెచ్చరించారు. కోర్టు డ్యూటీల నిర్వహణలో పటిష్టత తీసుకురావాలని, బాధితులకు న్యాయం జరిగేలాగా చేయడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డి సి ఆర్ బి డిఎస్పీ కిషోర్ కుమార్, డిసీఆర్బీఎస్సై లు జగదీష్, ఐ టి సెల్ సిబ్బంది రాజేంద్రప్రసాద్, సంధ్య , కోర్టుల లైసన్ అధికారులు మరియు కోర్టు డ్యూటీ అధికారులు మరియు ట్రైన్ ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ద్వారా రైతు భూసమస్యల పరిష్కారం

జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

కన్నాయి గూడెం ఏప్రిల్ 26 (సాక్ష్యం న్యూస్):
ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా





కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. శనివారం కన్నాయి గూడెం రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై తహసీల్దార్ వేణుగోపాల్ అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, తద్వారా ఎంతోమంది రైతుల సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. చట్టంలో కీలకమైనది అప్పీలు వ్యవస్థ అని, ఎవరైనా రైతుకు అన్యాయం జరిగినట్లయితే ఆపిల్ వ్యవస్థ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. తహసిల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దస్తావేజులు, విరాసట్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉ ందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, వి ఆర్ ఓ / వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వారిని ఇతర శాఖలలో సర్దుబాటు చేయడం వల్ల గ్రామాలలో భూ సమస్యలు పెరిగాయని, త్వరలో గ్రామ పాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకంతో భూ సమస్యలను తగ్గించవచ్చని తెలిపారు. విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఉందని, భవిష్యత్తులో ఎలాంటి గొడవలు ఉండవని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వేణుగోపాల్. ఎంపీడీవో అనిత.ఆర్ ఐ గణేష్.సీనియర్అస్టెంట్ పురుషోత్తం.మండల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మేలు జరిగేది టీయూడబ్ల్యూజే తోనే

-యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

హైదరాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం):
జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి, వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు.శనివారం నాడు మల్కాజ్ గిరిలోని పద్మావతి ఫంక్షన్ హాలులో, టీయూడబ్ల్యూజే-ఐజేయు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు



చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉ ందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.
యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, కోశాధికారి కోశాధికారి బి.భిక్షపతి, సహాయ కార్యదర్శి వెంకటేష్, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రాజు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, చావ శంకర్, రాజేశ్వర్ రెడ్డి, తేజ, రమణారెడ్డి, జానకి రామ్, పవన్, హరిక్రిష్ణ, మహేష్, సుబ్బారావు, రాజేష్, కుమ్మరి రాజు, మనోహర్, కృష్ణ మూర్తి, నాగరాజు, ప్రభాకర్, ఉదయశ్రీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

### పలువురు టీయూడబ్ల్యూజేలో చేరిక

టీయూడబ్ల్యూజే-ఐజేయు సంఘం కార్యకలాపాలకు ఆకర్షితులైన మల్కాజిగిరికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు శనివారం 143 సంఘానికి రాజీనామా చేసి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సమక్షంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూలో చేరారు. 143 సంఘం జిల్లా నాయకులు సునీల్ రెడ్డి, లవ కుమార్, విశాల్ యాదవ్, శివ కుమార్, మండే సురేష్, సంగమేశ్వర్, రెహ్మాన్, శ్రీకాంత్ లతో పాటు పలువురు జర్నలిస్టులు ఆ సంఘానికి రాజీనామా చేసి టీయూడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వం తీసుకున్నారు.

# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

**అసైన్డ్ భూములు క్రయవిక్రయాలు చేయకూడదు**

**కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ**

**30 రోజుల్లో మ్యూటేషన్ ధరఖాస్తుల పరిష్కారం.**

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్**

ఏటూర్ నాగారం ఏప్రిల్ 26 (సాక్ష్యం న్యూస్):
ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుంది. ఏజెన్సీ ప్రాంతంలో ఎల్ టి ఆర్.1/70 గిరిజన చట్టాలు వర్తిస్తాయి. ఏజెన్సీలో గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.1970 వరకు గిరిజన చట్టాలు వర్తిస్తాయి అన్నారు. అసైన్డ్ భూమి అమ్మకం. కొనుగోలు చేయకూడదన్నారు. వారసులకు మాత్రమే పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇనాం భూములు ఓ ఆర్ సి ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. శనివారం




ఏటూరు నాగారం మండల కేంద్రంలోనీ ఐటిడిఏ కార్యాలయం సమావేశం మందిరంలో ఏటూరు నాగారం తాసిల్దార్ జగదీశ్వర్ అధ్యక్షతన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉ ంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును



పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉ ండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాహుల్. ఎంపీ ఓ కుమార్. రెవిన్యూ ఇన్స్పెక్టర్. చిక్కుల కిరణ్. జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్. స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాకోర్ మాజీ సర్పంచ్ యాకాంతారావు

తప్పుడు పత్రాలు సృష్టించి భూమి అక్రమించాడు

కరెంట్ ఫోల్స్ వేసి ఉన్న దారిని మూసివేసిన కబ్జా ఘనుడు

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి స్వ లాభం చూసుకుంటాడు

భూ బాధితుడు గణపురం ప్రణయ్

పాలకుర్తి, ఏప్రిల్ 26/ (సాక్ష్యం న్యూస్):
పాలకుర్తి మేజర్ గ్రామ పంచాయతీ



మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు భూ కబ్జాకోర్ అని, తప్పుడు పత్రాలు సృష్టించి భూమి అక్రమించాడని బాధితుడు గణపురం ప్రణయ్ శనివారం తహశీల్దార్ కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రం పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఉ న్న మా తాత, తండ్రుల నుండి వారసత్వంగా వస్తున్న సర్వేనెంబర్ 538 లోని ఇనామ్ భూమిని మా తాత తండ్రులు ఎవరికి అమ్మలేదని, తప్పుడు పత్రాలను సృష్టించి యాకాంతారావు, అతని సోదరుడి పేరున, బంధువుల పేరున మేము అమ్మినట్లు చూపిస్తూ భూమిని ఆక్రమించాడని అన్నారు. మేము మా భూమి లో నాగమయ్య గుడిని నిర్మించుకున్నామని, కొంత భూమిని ప్లాట్లు చేసి అమ్ముకున్నామని, ఇండ్ల నిర్మాణాలు కూడా జరిగాయని అన్నారు. ఆ ఇండ్లకు సొంతంగా రోడ్డు వేసుకుని సొంత ఖర్చులతో విద్యుత్ సరఫరా కోసం స్తంభాలను కూడా ఏర్పాటు చేసుకున్నామని అట్టి రోడ్డు మూసివేసి, మా భూమి ని కబ్జి చేసిన, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని మూసిన దారిని తెరిపించాలని శనివారం తహసిల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.
గ్రామ అభివృద్ధిలో భాగంగా రోడ్డుకు ఇరుపక్కల ఉన్న మట్టిని తెచ్చి యాకాంతారావు అక్రమించిన మా భూమిలో కుప్పలు గా పోసి అట్టి మట్టిని అమ్ముకుంటున్నాడని తెలిపారు.
మేము లేని సమయంలో మా భూమిని ఆక్రమించిన మాజీ సర్పంచ్ యాకాంతారావు పై జిల్లా కలెక్టర్ గ్రీవెన్ సెల్ లో, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి లకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి స్వ లాభం చూసుకుంటాడని తన రాజకీయ లబ్దికోసం పార్టీ లు మారడం అతని నైజం అని అన్నారు. త్వరలో తన కబ్జాల చిట్టా విప్పుతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రణయ్ తో నాగరాజు, శంకర్, బారతి బాయి, భవానీ బాయి లు ఉన్నారు.

# ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ అమలు చేయాలి

డా జాడి రామరాజు నేత

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 26 (సాక్ష్యం న్యూస్)
ములుగు జిల్లా కలెక్టర్ ను కలిసి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ప్రకటన చేసి 2సంత్సరాలు పూర్తి అయినప్పటికీ ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఇంప్లిమెంట్ కాకా పోవడం వలన బీజేపీ దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత ములుగు కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తూనే మాట్లాడుతూ మైదాన ప్రాంతనాయకురాలు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఏజెన్సీప్రాంత దళిత బహుజన వర్గాల ప్రజల ఓట్లు కావాలి కాని అభివృద్ధి మైదానప్రాంతకావాలా అన్నారు అసెంబ్లీ ఎన్నికల ముందు రెవిన్యూ డివిజన్ కోసం ఉత్తరం ఇచ్చినట్టు చేసింది అసెంబ్లీ ఎన్నికలు అయ్యాక తెలంగాణ మంత్రి అయ్యాక ఇచ్చిన రెవిన్యూ డివిజన్ గురించి అసెంబ్లీ లో మాట్లాడి ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజనమైనార్టీ వర్గాల అమాయకత్వం ను ఆసరా చేసుకొని రెవిన్యూ డివిజన్ ఇంప్లిమెంట్ అయినట్టు పాలాభిషేకం చేపించుకున్నా మంత్రి రెవిన్యూ డివిజన్ ఇంప్లిమెంట్ ఎందుకు చెయ్యడం లేదో చెప్పాలని అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు మైదానప్రాంత నాయకురాలు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి మాటలు నమ్మి మరోసారి మోసపోకూడధాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు అదేవిదంగా రెవిన్యూ డివిజన్ ఇంప్లిమెంట్ అమర నిరాహార దీక్ష చెయ్యడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ కన్నాయిగూడెం ఉపాధ్యక్షులు కుమ్మరి సత్యం మండల ప్రధాన కార్యదర్శి జనగాం ఆనంద్ బీజేపీ నాయకులు సునారకాని సమ్మయ్య కొండగొర్ల నార్సింగారావు పాల్గొన్నారు



## రైతులకు మద్దతు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు

ఖానాపురం ఏప్రిల్ 26 ( సాక్ష్యం న్యూస్ ) :
రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఎంఏసీఎస్ కి చెందిన కాకతీయ రైతు సంఘం , అయోధ్యనగర్ గ్రామంలో ఎంఏ సీఎస్ అయోధ్య నగర్ రైతు సంఘల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం



కొనుగోలు కేంద్రాలను రవీందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్బంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల మద్దతు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోని , ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు. అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అశోకనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ ఏఎంసీ డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి , అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య కదులు సమ్మయ్య బొంపల్లి అనిల్ రావు పెండ్లి కొంత%శీ% రాజు సీనియర్ నాయకులు ఇరుకు ప్రభాకర్ రావు ఇరుకు సాగర్ రావు ఎస్ సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునీందర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్ల మురళి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి సంజీవ బుర్ర మురళి బానోత్ మల్లేష్ బానోతు విజయ్ అలవాల రమేష్ వివిధ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి..

నారాయణఖేడ్ ఏప్రిల్ 26( సాక్ష్యం న్యూస్ )
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భారత్ సమ్మిట్ ఒక అంతర్జాతీయ వేదిక ఇందులో 100కి పైగా దేశాల నుండి 450 మంది ప్రతినిధులు పాల్గొన్నారు అహింస,సత్యం, న్యాయం, ప్రజాసమ్య%శీ% వంటి కాంగ్రెస్ సిద్ధాంతాలపై దృష్టి సారించి,ప్రపంచ సమస్యల పై ఈ వేదిక చర్చలు జరుగుతున్నాయి,కాంగ్రెస్ పార్టీ అధినేత







రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రపంచానికి భరత్ నాయకత్వం వహించేల ఈ సమ్మిట్ రూపొందించబడింది ఇందులో సమాచార వాస్తవాలు యువత రాజకీయాల్లో పాత్ర నూతన ప్రపంచ కూటములు వాతావరణ న్యాయం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి తెలంగాణ ప్రభుత్వం తన అభివృద్ధిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి చాటి చెప్పనుంది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు వివిధ రాష్ట్రాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నాయకులు పాల్గొనడం జరిగింది

## మే 20 నాడు జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

నారాయణఖేడ్ ఏప్రిల్ 26( సాక్ష్యం న్యూస్ ):
కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని ఈనెల మే 20 దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నారాయణఖేడ్ కార్యాలయం వద్ద కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి జి సాయిల్ గారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలో వచ్చి తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు బడా కార్పొరేటు పెట్టుబడుదారులకు అనుకూలంగా ప్రభుత్వం నడుస్తుందని అన్నారు వంద సంవత్సరాల కాలంలో సాధించుకున్న 29 కార్మిక చట్టం రద్దుచేసి లేబర్ కోడ్లను ముందుకు తేవడం అనేది సరైంది కాదన్నారు ఐదు సంవత్సరాల నుండి కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్లను అమలు చేయడంలో 5 సంవత్సరాల ఆలస్యమైన ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మికుల పొట్ట కొట్టే విధంగా చూస్తుందని అన్నారు సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి సామాన్యులపై భారాలు మోపి కార్పొరేట్ గుప్త సంస్థలకు పెట్టుబడుదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించింది ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్యారక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలు విచక్షణ రహితంగా అమలు చేస్తుంది కావున బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి నెట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర అసోసియేషన్లు మే 20 నా చెసె దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె చేపడుతున్నాయి వాటిలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని హక్కులను కాపాడుకోవాలని చేస్తూ కేంద్రంలో ప్రభుత్వం గద్దె దింపే పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు



అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగో లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు విధంగా మా ఎత్తుగడ ఉంటదని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో నారాయణఖేడ్ సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ ఏసు సిద్ధమ్మ శకుంతల తదితరులు ఉన్నారు

## పదేళ్లు అధికారం అనుభవించిన బీఆర్ ఎస్ అభివృద్ధిలో శూన్యం

### బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ఉద్యమం పేరు చెప్పి పదేళ్లు అధికారం చేశారు తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. వరంగల్ కు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.అందుకే వరంగల్ నగరంలో నెట్టిన నీచపు చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ప్రతి ఏడాది వరంగల్ కు 300 కోట్లు ఇస్తామని



అనుభవించారు తప్ప బీఆరెస్ చేసిన పని శూన్యం అని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ విమర్శించారు. శనివారం వరంగల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గంట రవికుమార్ మాట్లాడుతూ బీఆర్ ఎస్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలు సభ పెడితే ఫెయిల్ అవుతుందని కరీంనగర్, సిద్దిపేట బార్డర్లో పెట్టుకుంటున్నారని విమర్శలు చేశారు. ఎల్కతుర్తిలో సభ పెట్టి చలో వరంగల్ అని పిలుపునియ్యడం సిగ్గుచేటు. వరంగల్ కు మాస్టర్ ప్లాన్ అమలుచేయకుండా పదేండ్లు అభివృద్ధిని అడ్డుకొని 50 ఏళ్లు నగరాన్ని వెనక్కి ప్రజలను మోసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ. 2014 సం.లో మడికొండలో జరిగిన సభలో మీరే కదా ఏడాదిలోపు డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి యాటపోతు కోసి, కల్లు గుడాలతో గృహప్రవేశాలు చేస్తామన్నది.వరంగల్ లోని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఇవ్వకుండా ప్రచారం చేసిన పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అంతర్గత రోడ్లు అంటూ ఆకాశాన్ని తాకే హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. 2023 ఎన్నికల ముందు 750 కోట్లతో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టిన కేటీఆర్ ఎక్కడ నీ అభివృద్ధి అని ప్రశ్నించారు. కాకతీయుల ఘన చరిత్ర కలిగిన ఓరుగల్లు మహానగరాన్ని బీ ఆర్ ఎస్ పార్టీ చిన్నచూపు చూసిందన్నారు.సిద్ధిపేటను అభివృద్ధి చేసుకోవడం కోసం వరంగల్ నిధులను మళ్లించిన దరిద్రపు పార్టీ బిఆర్ఎస్ అని ఆరోపించారు.ఉమ్మడి వరంగల్ ను ఆరు ముక్కలు చేసి, నగరాన్ని రెండు ముక్కలు చేసిన నీచపు చరిత్ర బిఆరెస్ ది అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టు మంజూరు చేసిన భూసేకరణ చేయకుండా అడ్డుకున్న బీఆర్ ఎస్ అడ్డుకుందన్నారు. సైనిక్ స్కూల్ , హెచ్ ఆర్ డి రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లాంటి కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలకు భూమి కేటాయించకుండా అడ్డుకుందని విమర్శించారు. ఏ ముఖం పెట్టుకొని వరంగల్ సమీపంలో సభ పెడుతున్నారో వరంగల్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పైన కెసిఆర్ పైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మరోసారి మోసం చేయడానికి వస్తున్నాడన్నారు. ధరణి పేరుతో రైతులను ఆగం చేసిండు కేసీఆర్. కెసిఆర్ ఎక్కడ సభ పెట్టిన ఆ భూములు కబ్జాలకు గురయ్యాయి. గతంలో హనుమకొండ ప్రకాశ్ రెడ్డి పేటలో కావచ్చు హైదరాబాద్ లోని కొంగరకలంలో కావచ్చు అదే జరిగింది. ఇప్పుడు ఎలుకతుర్తి సమీప గ్రామాల రైతులకు కూడా అప్రమత్తంగా ఉండాలి చదును చేసిన భూముల్లో హద్దులు జరిపిన బీఆర్ఎస్ నేతలు గద్దల వాలి భూములు తన్నుకుపోతారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్ , డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్ , గడల కుమార్ , కోశాధికారి కూచన క్రాంతి కుమార్ , అధికార ప్రతినిధులు ఆడెపు వెంకటేష్ , శ్రీరంగం సాగర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ , బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ , బిజెపి నాయకులు రామిని సుమన్ , ముంద్రాతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడుల రద్దుకోసంపోరాడుదాం

### ఏఐఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం

నర్సంపేట ఏప్రిల్ 26(సాక్ష్యం న్యూస్ ) :
కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే విధంగా ఆర్ఎస్ఎస్ బీజెపి సర్కార్ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా పోరాడుదామని ఏఐఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలో మెరుగు జనార్ధన్ అధ్యక్షతన జరిగిన కార్మికుల సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి సర్కార్ కార్మికులు అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు.అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు నికృష్టమైన జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు.
కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల ను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకురావాలని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వంఅనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను దేశ కార్మిక వర్గం నిర్వహిస్తుందని ఈ సమ్మెలో కార్మికులు,ఉద్యోగులు,అన్ని తరగతుల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. నేడు దేశంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో అమాయక గిరిజనులను, ప్రజలను కాల్చి వెంటనే ఆపరేషన్ గ్రీన్ హంట్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.దేశ అన్నారు.కార్మిక వర్గం 139 వ మే డే ను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.



చంపుతున్నారని, దేశ ఖనిజ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెట్టడానికి బిజెపి సర్కార్ పూనుకున్నదని ఆరోపించారు. సరిహద్దులలో ఉంచాల్సిన భద్రత దళాలను ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో ఆదివాసీ లు,మావోయిస్టులపై ఉపయోగించడం దుర్మార్గమని ఈ కార్యక్రమంలో బాబు సాంబయ్య సూరయ్య రమేష్ రణధీర్ కుమార్ స్వామి కుమార్ వెంకన్న నరేష్ చంద్రయ్య రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే తీరును ఖానాపురం మండల కేంద్రంలో క్షేత్ర స్థాయిలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటిలు, అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పక్కాగా అర్హులకు అందెలా చూడాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి అనుమతుల కోసం ప్రభుత్వానికి పంపాలని, మంజూరు జాబితా వచ్చిన తరువాత ఇండ్ల నిర్మాణం ప్రారంబించుకోవచ్చునన్నారు.జిల్లాలో 1500 ఇండ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అందులో బెస్ మెంట్ లేవల్ పూర్తయిన 49మంది లబ్ధిదారులకు మొదటి విడత బిల్లు రూ లక్ష చెల్లించడంఅజరిగిందన్నారు.ఇంటి నిర్మాణానికి అర్థికంగా వెసులుబాటు కోసం సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపుల నుంచి లక్షరూపాయలు రుణం పోందవచ్చునన్నారు. బెస్ మెంట్ లెవల్ బిల్లు రాగానే తిరిగి అప్పు చెల్లించవచ్చునని తెలిపారు. అనంతరం ఖానాపురం మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ భవనంలోని అంగన్ వాడీ కేంద్రం-5 ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అంగన్ వాడి పిల్లలకు పౌష్టికాహారం సరైన మోతాదులో ఇస్తున్నారా పాలు , గ్రుడ్లు ఉన్నాయా వంటి వివరాలను తెలుసుకున్నారు.రికార్డులను తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించారు. అంగన్ వాడీ కేంద్రానికి అవసరమైన వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు , ఖానాపురం తహశీల్దార్ కిరణ్ కుమార్ ,ఎంపిడివో సునిల్ కుమార్ ,ఇంజనీరింగ్ అధికారులు , డీడబ్ల్యువో అధికారి ,రెవిన్యూ అధికారులు స్వామి ,బైరబోయిన ఐలేష్ ,అర్కాల స్వామి , మాచర్ల గోవర్ధన్ ,రవీందర్ ,సుధాకర్ తదితరులు పాల్గోన్నారు.







## లిక్కర్ కేసులో సిట్ దూకుడు

### సజ్జల శ్రీధర్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్

విజయవాడ,ఏప్రిల్26(సాక్ష్యం): మద్యం కుంభకోణంలో ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్ రెడ్డికి వచ్చే నెల ఆరో తేదీ వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. శనివారం ఉదయం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు ముగిసిన అనంతరం శ్రీధర్ రెడ్డిని ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు. ఈ కేసుపై ఏసీబీ కోర్టు విచారణ చేపట్టింది. విచారణలు ముగిసిన అనంతరం శ్రీధర్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. కాగా.. వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం వెలుగు చూసింది. ఈ స్కాంపై ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా విచారణ చేపట్టింది. ఈ కేసు విషయంలో సిట్ అధికారులు వేగంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే ఇదే కేసులో రాజ్ కసిరెడ్డిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ స్కాంలో ఎవరున్నా విడిచి పెట్టవద్దని ఏపీ ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది. దీంతో సిట్ అధికారులు ఈ కేసు విషయంలో దూకుడు పెంచారు. ఈ క్రమంలోనే మద్యం కుంభకోణంలో మరో కీలక వ్యక్తి సజ్జల శ్రీధర్ రెడ్డిని ని(శుక్రవారం) సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సిట్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు శ్రీధర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఈ రోజు(శనివారం) తెల్లవారుజామున విజయవాడకు అధికారులు తరలించారు. మద్యం కుంభకోణంలో కమీషన్ల వ్యవహారంలో సజ్జల శ్రీధర్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు- సిట్ అధికారులు గుర్తించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం విధానం మార్పు, కమిషన్లు, లోకల్ బ్రాండ్లపై జరిగిన సమావేశాల్లో సజ్జల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఇదే విషయాన్ని మీడియాకు మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కూడా చెప్పారు. కర్నూలులో స్పై డిస్టలరీను స్వాధీనం చేసుకుని మద్యం తయారీ చేయించారనే ఆరోపణలు సజ్జల శ్రీధర్ రెడ్డిపై ఉ న్నాయి. సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్ట్‌తో వైసీపీలోని కొంతమంది నేతల్లో ఆందోళన నెలకొంది. సిట్ కార్యాలయంలో శ్రీధర్ రెడ్డిని సిట్ అధికారులు విచారించారు. మద్యం లావాదేవీలు, కమీషన్ల వ్యవహారాలపై అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. ఈ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచి సమగ్ర విచారణ జరుపుతున్నారు.

## పర్యాటకరంగానికి ఊతం

### బార్ లైసెన్స్ ఫీజులు తగ్గింపు

అమరావతి,ఏప్రిల్26(సాక్ష్యం): పర్యాటకం, ఆతిథ్యరంగానికి ఊతమిచ్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బార్ల లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించింది. ఏడాదికి బార్ల లైసెన్స్ ఫీజును రూ.5 లక్షలుగా నిర్ధారించింది. 3 స్టార్, పైస్థాయి హోటళ్లలో రిజిస్ట్రేషన్ ఛార్జీని రూ.66 లక్షల నుంచి రూ.25 లక్షలకు కుదించింది. నాన్ రిఫండబుల్ ఛార్జీని రూ.20 లక్షలుగా నిర్ణయించింది. ఫీజులు తగ్గించాలన్న హోటల్స్ అసోసియేషన్ విజ్ఞప్తి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్టార్ హోటళ్లు ఉ న్నచోట బార్ లైసెన్స్‌ల జారీపై నియంత్రణ లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎ-కై-÷-సజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబరు 1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో బార్ అసోసియేషన్ వారు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో పర్యాటక వ్యాపారం పెరుగుతుందని అన్నారు.

## వైసిపి హయాంలో అన్ని రంగాల్లో దోపిడీ

### లికర్క్ దోపిడీలో అతిపెద్ద కుంభకోణం: నిమ్మల

పాలకొల్లు,ఏప్రిల్26(సాక్ష్యం): జగన్ పాలనలో అన్ని రంగాలూ దోపిడీకి గురయ్యాయని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. గతంలో డిస్ట్రిబ్యూటరీల నుంచి మద్యం షాపుల వరకు జగనే పెట్టుకున్నారని విమర్శించారు. లిక్కర్, శాండ్ మైన్స్, భూముల దోపిడీపైనే జగన్ దృష్టి పెట్టారన్నారు. పాలకొల్లు మండలంలో మన రైతు- మన రామానాయుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూ. కోటి విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైసీపీ హయాంలో జరిగినంత లిక్కర్ లూటీ- మరెక్కడా జరగలేదు. తెలంగాణలో డిస్టిలరీ స్కామ్‌తో పోలిస్తే జగన్ లిక్కర్ స్కామ్ ఎవరెస్టును తాకుతుందని నిమ్మల విమర్శించారు.

## మాజీ ఎంపి బుట్టా రేణుకకు ఎల్ఐసి షాక్

### రుణాల రికవరీకి ఆస్తుల వేలానికి సిద్ధం

కర్నూలు,ఏప్రిల్26(సాక్ష్యం): ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగం ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పును తీసుకున్న కేసులో వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతుల నుంచి రికవరీకి రంగం సిద్ధం అయ్యింది. తీసుకున్న అప్పుడు ఈ దంపతులు తిరిగి చెల్లించ లేదు. దీంతో వారి ఆస్తులను వేలం వేసే దిశగా సంస్థ అడుగులు వేస్తోంది. కొంత కాలం పాటు కిస్తీలు సక్రమంగానే వీరు చెల్లించారు. కానీ గత ఐదేళ్లగా వీరు ముఖం చాటేశారు. సంస్థ ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపి.. వారితో చర్చించినా లాభం లేకుండా పోయింది. దీంతో వారి ఆస్తులను వేలం వేసేందుకు ఎల్ఐసీ చర్యలు చేపట్టింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు 2018లో 15 ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ కార్యకలాపాలకు ఆ రుణాన్ని వినియోగించారు. ఈ రుణంపై సుమారు రూ.40 కోట్ల వరకు చెల్లించారు. అసలు,వడ్డీ కలిపి ఇంకా రూ. 340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వడ్డీ భారం ఎక్కువగా ఉన్నందున కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీషెడ్యూలు చేయాలని వారు కోరారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రతిపాదన ఉందని హెచ్ఎఫ్ఎల్ ప్రతినిధులు అంగీకరించ లేదు. ఆ క్రమంలో పలు ప్రతిపాదనలను సంస్థ ప్రతినిధుల ఎదుట ఆ దంపతులు ఎదుట ఉంచారు. అందుకు వారు సమ్మతించలేదు. దీంతో బుట్టా రేణుక దంపతులకు చెందిన బంజారాహిల్స్‌లోని ఐదువేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7,205 చ.గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికీ సైతం స్పందన లేదు. ఈ నేపథ్యంలో ఈ ఆస్తులను మరోసారి వేలానికీ ప్రయత్నిస్తున్నారు. వీరి ఆస్తులను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని భయంతో ఎవరు ముందుకు రావడం లేదనే ఓ చర్చ సైతం సాగుతోంది.

## ఘనంగా మేడే వేడుకల నిర్వహణ

కడప,ఏప్రిల్26(సాక్ష్యం): జిల్లా వ్యాప్తంగా మే ఒకటో తేదీ నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మికులు, నాయకులు 36 మండలాల్లో జెండాలు ఆవిష్కరించాలని తెలిపారు. ర్యాలీ, సభలు నిర్వహించాలని చెప్పారు. కార్మికవాడల్లో పట్టణాల్లో, నివాస ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల కార్యక్రమాలకు విభజించారని గుర్తు చేశారు. ఈ హక్కును కాలరాయడం దుర్మార్గమని చెప్పారు. 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టు-కుని మే 20న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు.

# టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక

### మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా

### మత్స్యకారుల 'సేవలో' పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు

శ్రీకాకుళం,ఏప్రిల్ 26(సాక్ష్యం): టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని.. కొందరు జాలర్ల ఆదాయం కూడా కాజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వెనకబడిన వర్గాలన్నీ కూటమికి అండగా నిలిచాయని.. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తామని సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు. వేట విరామ సమయంలో జాలర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. 'గత నాయకుల మాదిరిగా మేము కూడా బటన్ నొక్కొచ్చు కానీ..



నేరుగా మీ దగ్గరికే వచ్చాం.. మీ సమస్యలు తెలుసుకున్నాం. మీ కష్టాలు తెలుసుకుని నేరుగా పథకాలు అందిస్తున్నాం' అని తెలిపారు. అన్ని మత్స్యకార గ్రామాలను బాగుచేస్తామని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా ఉ ండాలని.. ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరిచాలన్నారు. గతంలో నేతలు వస్తే చెట్టు- నరికేయడం.. పరదాలు కట్టడం జరిగేవని విమర్శించారు. గతంలో ఉద్దానం ప్రాంతానికి ఎర్రన్నాయుడు నీళ్లు సాధించారని గుర్తుచేశారు. ఇప్పుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తికాబోతోందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రావాలన్నారు. 9 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని..ఏడాదిలోగా షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో ఏపీ నుంచే 29శాతం అని చెప్పుకొచ్చారు. మత్స్యకారుల పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు- చేశామని..అవకాశాలను ఉ పయోగించుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎచ్చెర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మా కంటే చిన్న వయస్సులో ఉన్నవారిలా చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారు. వేట నిషేధ భృతి పెంచుతానని హామీ ఇచ్చి మాట నిలబెట్టు-కున్నారు. జీవో 217 కూడా రద్దు చేసి మత్స్యకారుల హక్కులు కాపాడారు. వెనుకబడిన జిల్లా అంటూ విని విని విని బాధపడుతూ వచ్చా .. శ్రీకాకుళం సెట్ ఇవ్వాలంటే.. మన మైండ్ సెట్ మారాలి. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఒక్క పోర్ట్ లేకపోయింది. పోర్ట్‌తో పాటు- ఎయిర్ పోర్ట్ కూడా నిర్మిస్తాం. కేంద్రంతో మాట్లాడి జెట్టీలు, హార్బర్‌లు నిర్మిస్తాం. ఏం తక్కువ మన జిల్లాకు. అన్ని వనరులు ఉన్నాయి. యువత ఉపయోగించుకోవాలి.. సహకారం అందిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. కాగా.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిచనున్నారు. సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం అందించనున్నారు.ఈ పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.258 కోట్ల లబ్ధి చేకూరనుంది.

# చంద్రబాబు అప్పుడూ..ఇప్పుడూ విలనే

**అనవసరంగా హీరోగా చూపిస్తున్నారు**

**ఏడాది పాలనలో ఒక్క హామీ నెరవేర్చలే**

**మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శలు**

గుంటూరు,ఏప్రిల్26(సాక్ష్యం): చంద్రబాబు ఏడాది కాలం పాలనలో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదని సీఎం చంద్రబాబు నాయుడపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన.. ఏమీ చేయకపోయినా చంద్రబాబును హీరోలా చూస్తున్నారు.. అసలు చంద్రబాబు హీరో కాదు.. విలన్.. గతంలోనూ విలన్ లాగే వ్యవహరించారని హాట్ కామెంట్లు చేశారు.. సోషల్ మీడియా సైకోల తోక కత్తిరిస్తానని అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రగల్భాలు పలికారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టేవారి కోరలు పీకేస్తామన్నారు. పీడీ యాక్ట్ పెట్టి తాటతీస్తామన్నారు.. చంద్రబాబు అసభ్యకర మైన పోస్టులు పెట్టే వారిని ప్రోత్సహిస్తూనే ఉన్నారని.. కానీ, వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు.. జగన్ మోహన్ రెడ్డి ఆయన కుటు-ంబ సభ్యులపై చాలా దారుణమైన పోస్టులు...



వ్యాఖ్యలు చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు అంబటి.. చేబ్రోలు కిరణ్ ను పెంచిపోషించింది చంద్రబాబు కాదా..? చేబ్రోలు కిరణ్ ఎంతో మందిపై చాలా దారుణంగా మాట్లాడాడు. చేబ్రోలు కిరణ్ ను అరెస్ట్ చేసి.. వదిలేశారు.. చేబ్రోలు కిరణ్ విడుదలైనంత తొందరగా సోషల్ మీడియా కేసులో అరెస్ట్ అయిన వారెవరూ విడుదల కాలేదు.. వైసీపీ నుంచి ఎవరు అరెస్ట్ అయినా వారిని పిటిషన్ వేసి కస్టడీకి తీసుకుంటు-న్నారు.. కానీ, చేబ్రోలు కిరణ్ ను మాత్రం పోలీస్ కస్టడీకి తీసుకోలేదు అని ఫైర్ అయ్యారు.. చంద్రబాబు పెంచి పోషించాడు కాబట్టే చేబ్రోలు కిరణ్ కేసులో 24 గంటల్లో విచారణ పూర్తయిపోయింది.. చంద్రబాబు చేయించిన ఏ అరెస్ట్ లోనూ ఇంత త్వరగా విచారణ పూర్తికాలేదు.. చంద్రబాబు డైరెక్షన్ లో కొన్ని వందల మంది ఐ-టిడిపిలో పనిచేస్తున్నారు.. ఎవరిని ఎక్కువ బూతులు తిడితే వారిని అంత పోషిస్తామని చెబుతున్నారు.. చంద్రబాబు మాటలన్నీ దొంగమాటలు అని దుయ్యబట్టారు. స్వాతి రెడ్డి అనే సోషల్ మీడియా కార్యకర్త పేరు స్వాతి చౌదరి .. జగన్ మోహన్ రెడ్డి ఫోటోలు మార్ఫింగ్ చేయించేది చంద్రబాబు, లోకేష్ అని ఆరోపించారు.. టిడిపిని మేం ప్రశ్నిస్తే వాళ్లకంటే ముందు సీమ రాజా అనేవాడు స్పందిస్తాడు.
వైసీపీ కండువా వేసుకుని టీ-డీపీ తరపున మమ్మల్ని తిడతాడు. సీమరాజాపై ఒకసారి కేసుపెట్టా.. మళ్లీ పెడతా అని హెచ్చరించారు. కిరాక్ ఆర్పీ.. రోజా జగన్ మోహన్ రెడ్డిని.. నన్ను.. రోజాను తిడతాడు.. చంద్రబాబుతో ఫోటోలు దిగుతాడు. వ్యక్తిత్వ హననం చేయడం చంద్రబాబుకి వెన్నతో పెట్టి విద్య అని విమర్శించారు.
. ఎన్టీఆర్ తో మొదలుపెట్టి ఇప్పటికీ ఎదుటి వారి వ్యక్తిత్వాన్ని హననం చేస్తూనే ఉన్నాడు.. వ్యక్తిత్వ హననం చేసి చంద్రబాబు పైశాచికానందం పొందుతున్నాడు. సోషల్ మీడియాలో వారిని పెంచి పోషించేది వారికి డబ్బులిచ్చేది చంద్రబాబే.. సోషల్ మీడియాలో పనిచేస్తే పేమెంట్ ఇస్తానని చెప్పింది చంద్రబాబు.. ఎవరు బాగా తిడితే వారికి ఎక్కువ పేమెంట్ ఇస్తామని సాక్షాత్తూ చంద్రబాబే చెప్పారని.. యూ ట్యూబ్ లలో సైతం ఎంతో దుర్మార్గంగా.. దారుణమైన పోస్టులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మార్ఫింగ్ చేసిన పోస్టులు పెట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరు.. చేబ్రోలు కిరణ్ వంటి వారిని పెంచి ప్రోత్సహిస్తూ.. మహిళలను ఏదైనా అంటే సహించేది లేదని బిల్డప్ ఇస్తున్నారని మండిపడ్డారు అంబటి రాంబాబు.. చంద్రబాబుని మోసేది సీమరాజా, కిర్రాక్ ఆర్పీ వంటి వారే.. ఇంత నీచమైన స్థితికి టిడిపి దిగజారిపోవడం బాధాకరం.. ఐ-టిడిపి ద్వారా జరుగుతున్న నీచమైన ప్రచారాలకు చంద్రబాబు చెక్ పెట్టాలి.. ఏ ఒక్కరినీ వదలం అందరి పైనా కేసులు పెడతాం అని హెచ్చరించారు.. ఇక, అనిత పేరుకే హోంమంత్రి.. హోంశాఖ గురించి ఆమెకు తెలియదు... హోంశాఖను నడిపించేది లోకేష్ అని ఆరోపించారు.. మా ఫిర్యాదుల పై పోలీసులు కేసులు రిజిస్టర్ చేయకపోతే న్యాయపరంగా పోరాడుతాం అన్నారు.. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వికృతచేష్టల పై పోరాడుతామని ప్రకటించారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

# కొల్లేరు కాంటూరు కుదించండి

### అభివృద్ధి పనులు చేప్టి ఆదుకోండి.. ప్రభుత్వానికి సిపిఎం వినతి

ఏలూరు,ఏప్రిల్26(సాక్ష్యం): కొల్లేరును మూడో కాంటూరుకు కుదించి.. ఉ పాధి, అభివృద్ధి పనులు చేపట్టి ప్రభుత్వం అక్కడి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. కొల్లేరు గ్రామాల్లో శనివారం సిపిఎం బృందం పర్యటించింది. మాధవపురం పక్షుల కేంద్రం, పెదఎడ్లగాడి వద్ద కొల్లేరు ప్రాంతాన్ని పరిశీలించింది. గుడివాకలంక, కొవ్వాడలంక గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు ఘంటసాల నాగరాజు, జయమంగళ తిరుపతి వెంకన్న అధ్యక్షతన జరిగిన సభల్లో అక్కడి గ్రామస్తులు తాతపూడి చందు, దొరబాబు, కొల్లేరు నాయకులు ఘంటసాల వెంకటలక్ష్మి, ఘంటసాల మహాలక్ష్మిరాజు, ఇతర పెద్దలు మాట్లాడారు. 2006 నుంచి వారు పడుతున్న కష్టనష్టాలను చెబుతూ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఉపాధి లేక ఇక్కడి ప్రజలు వలసపోతున్నారని, అభివృద్ధి పనులు పూర్తిగా నిలిపివేశారని తెలిపారు. ఐదో కాంటూరులో లేని గ్రామాలను సైతం ధ్వంసం చేశారని, జిరాయితీ భూములను సైతం ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొవ్వాడ లంక, తదితర గ్రామాల ప్రజలకు సెంటు-భూమి కూడా లేకుండా పోయిందన్నారు. ఆది నుంచి కొల్లేరు గ్రామాల ప్రజలకు సిపిఎం అండగా ఉ ందని, గతంలో నిర్వహించిన ఉద్యమాలను గుర్తు చేశారు. తమ సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఆయా సభల్లోనూ, పెద ఎడ్లగాడి వంతెనపై మీడియాతోనూ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తమ భవిష్యత్తు ఏమిటనే భయం కొల్లేరు ప్రజల్లో కనిపిస్తోందన్నారు. మూడు, ఐదు కాంటూరుల మధ్య మూడు లక్షల మంది ప్రజలు నలిగిపోతున్నారని తెలిపారు. పర్యావరణానికి ఎవరూ వ్యతిరేకం



కాదని, ఇక్కడి పక్షులు, ప్రజలు ఎప్పటి నుంచో కలిసిపోయారని అన్నారు. జబ్బు ఒక-టైతే మందు మరొకటి వేస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. అప్పట్లో జలగం వెంగళరావు ప్రభుత్వం 118 జిఒ ద్వారా సొసైటీ-లు ఏర్పాటు- చేసి చేపల చెరువులను ప్రోత్సహించిందన్నారు. వాటిని ఇప్పుడు సుప్రీంకోర్టు ఉత్తర్వుల పేరుతో కొట్టేస్తున్నారని చెప్పారు. కొల్లేరులో విధ్వంసం ఆపాలంటూ ఢిల్లీలో 15 ఏళ్ల క్రితమే సిపిఎం పోరాటం జరిపిందని గుర్తుచేశారు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించి గ్రామాలను కాపాడి, అభివృద్ధిని చేపట్టి శాశ్వత పరిష్కారం చేపట్టాలని డిమాండ్ చేశారు. కొల్లేరు ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటి-కై-నా ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేసి వాస్తవ పరిస్థితులను కోర్టుకు వివరించాలని శ్రీనివాసరావు కోరారు. రెగ్యులేటర్ల నిర్మాణం చేపడితే వరదలను నివారించవచ్చునన్నారు. వన్య ప్రాణులను కాపాడాలని కోరారు. మూడో కాంటూరుకు కుదించినా టూరిజం అభివృద్ధికి బోలెడన్ని అవకాశాలు ఉ న్నాయన్నారు. ముందుగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు- చేసి ఇక్కడి ప్రజలకు అభయం ఇచ్చి కలిసికట్టు-గా ముందుకు సాగేలా చూడాలని ప్రభుత్వానికి సూచించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ.. పర్యావరణం ఉండాలంటే ముందు ప్రజలు ఉండాలన్నారు. 2006 ఆపరేషన్ కొల్లేరు సమయంలో జరిగిన పోరాటంలో సిపిఎం నాయకులను అప్పటి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా జైల్లో సైతం పెట్టిందన్నారు. 120 జిఒ కొల్లేరుకు ఉరితాడు వంటిదని అప్పుడే చెప్పామని, ఇప్పుడు అదే రుజువైందని అన్నారు. కొల్లేరు కాలుష్యానికి ఇక్కడి ప్రజలు కారణం కాదని, పరిశ్రమలు కారణమని తెలిపారు. సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ... కొల్లేరు ప్రజలకు అండగా ఉంటామని, సమస్య పరిష్కారమయ్యే వరకూ కొల్లేరు ప్రజలవైపే నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు

### హత్య అని తాము నమ్మతున్నాం
### రీపోస్ట్ మార్టమ్ కోసం పిల్ దాఖలు: హర్షకుమార్

రాజమండ్రి,ఏప్రిల్26(సాక్ష్యం): పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ఇంకా అనుమానాలు వ్యక్తం అవుతూనే ఉ న్నాయి.. అది రోడ్డు ప్రమాదంగా తేల్చిన పోలీసులు.. దానికి సంబంధించిన కొన్ని ఆధారాలను కూడా బయటపెట్టారు.. అయితే, పాస్టర్ ప్రవీణ్ పగడాలది హత్య అనడానికి అనుమానాలు ఉన్నాయని అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు .. అసలు మృతదేహాన్ని ఘటనా స్థలం వద్దకు వెనుక నుంచి తీసుకువచ్చినట్లుగా నాకు అనుమానం ఉందన్నారు. రీపోస్ట్ మార్టం కోసం హైకోర్టులో పిల్ వేశానని హర్ష కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో నేను వేసిన పిల్ కు సహకరించాలని రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హర్ష కుమార్ కోరారు. మరోవైపు, సీబీఐ విచారణ చేసినా పాస్టర్ ప్రవీణ్ కేసులో న్యాయం జరగదని అభిప్రాయపడ్డారు హర్షకుమార్.. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు, విశాఖ పోర్టులో డ్రగ్స్ కేసులను సీబీఐ ఏమీ తేల్చలేదని గుర్తు చేశారు. అందుకే సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్ చేస్తున్నానని అన్నారు. వచ్చే నెల 24న పాస్టర్ ప్రవీణ్ ఘటనా స్థలం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు- హర్ష కుమార్ ప్రకటించారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించ వద్దని విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభకు కేఏ పాల్ ను ఆహ్వానిస్తానని అన్నారు.. పాస్టర్ ప్రవీణ్ ది హత్య అని నమ్మేవాళ్లు వచ్చేనెల 24న బహిరంగ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇక, సీఎంగా ఉన్న చంద్రబాబును ఏకవచనంతో సంభోదించడం తప్పే, ఫ్రస్టేషన్ లో ఉండి సీఎం చంద్రబాబును ఏకవచనంతో సంభోదించినందుకు క్షమాపణ చెబుతున్నానని అన్నారు మాజీ ఎంపీ హర్షకుమార్. కాగా, 'నన్ను అరెస్టు చేసి పోలీసులు 5 గంటల పాటు- కారులో తిప్పడం వల్లే అసహనానికి లోనై కోపంలో సీఎంను ఏకవచనంతో మాట్లాడా.. ఆ తర్వాత అలా మాట్లాడినందుకు బాధపడ్డాను అన్నారు.. వ్యక్తిగత విమర్శలు నా స్వభావం కాదు. అవసరమైతే క్షమాపణ చెబుతా. ఏ పార్టీనైనా పొగడటం నాకు చేతకాదు. అంశాల ప్రాతిపదికన విమర్శిస్తాను అంటూ రెండు రోజుల క్రితం ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. ఈ రోజు మీడియా సాక్షిగా సీఎం చంద్రబాబుకు క్షమాపణలు చెప్పారు.

## వరంగల్ సభకు 25 అంబాసిడర్ కార్లతో ర్యాలీ

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో శేరిలింగంపల్లి నుండి వరంగల్ ఎల్కతుర్తికి 25 అంబాసిడర్ కార్లు బయల్దేరాయి. ఈ అంబాసిడర్ కార్ల శ్రేణిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా, వినూత్నంగా 25 అంబాసిడర్ కార్లను గులాబీ రంగుతో ఆకర్షణీయంగా ఏర్పాటు- చేసిన శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్‌ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు అయినటు-వంటి అంబాసిడర్ కారును గులాబీమయం చేసి.. 25 కార్లతో ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి బయలుదేరిన రవి యాదవ్‌కు కవిత శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద రవి యాదవ్ చూపిస్తున్న ప్రేమ, ప్రజల ఆదరణ పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నానని కవిత పేర్కొన్నారు.

## కుప్వారాలో భారీగా ఆయుధాలు స్వాధీనం

### ఉగ్రవాదులకు సహకరిస్తున్న ఇద్దరి అరెస్ట్

శ్రీనగర్,ఏప్రిల్26(సాక్ష్యం): కాశ్మీర్‌ను జల్లెడ్ పడుతున్న భద్రతాబలగాలకు భారీగా ఆయుధ డంప్ లభించింది. మరోవైపు కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దర్ని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేశాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే, వారి పేర్లు, ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు.పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి తర్వాత ముష్కరులను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతాదళాలు గుర్తించి.. ధ్వంసం చేసినట్లు- అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వారి స్థావరాల నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు- వెల్లడించారు. ఉగ్రస్థావరాలు ఉన్నాయని నిర్దిష్ట నిఘా వర్గాల సమాచారం మేరకు.. ఉత్తర కశ్మీర్ జిల్లాలోని సెడోరి నాలా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు సోదాలు నిర్వహించాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించాలనే లక్ష్యంతో ముష్కరులు కుట్రపన్నుతున్నారని సమాచారం వచ్చిందని.. ఈ సమయంలో సైన్యం వారి స్థావరాలను ధ్వంసం చేయడం ఉగ్రవేటలో మరో ముందడుగని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో పౌరులు ప్రాణాలు కోల్పోవడంతో భారత ప్రభుత్వం ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపుతోంది. నాటి నుంచి భద్రతా దళాలు వారి ఆచూకీ కోసం రాష్ట్రం అంతటా జల్లెడపడుతున్నారు.

## మహారాష్ట్రలో 5వేలమంది పాకిస్థానీలు

### రాష్ట్రమంత్రి యోగేశ్ కదమ్ వెల్లడి

ముంబై,ఏప్రిల్26(సాక్ష్యం): పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు వారి స్వదేశానికి వెళ్లిపోవాలని భారత ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని రాష్ట్రాలు ఆ దిశగా చర్యలు చేపడుతున్నాయి. అయితే, మహారాష్ట్రలో 5వేల మంది పాకిస్థానీయులు ఉన్నారని, ఇందులో వెయ్యి మంది స్వల్పకాలిక వీసాలు కలిగి ఉన్నారని ఆ రాష్ట్రమంత్రి యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశం విడిచి వెళ్లాలని వారికి సూచించామన్నారు.

రాష్ట్రంలో దీర్ఘకాలిక వీసాలపై వచ్చిన వారు 4వేల మంది ఉంటారు. సార్క్ వీసా కింద మరో వెయ్యి మంది ఉన్నారు. వీరిలో సినిమాలు, వైద్యం, జర్నలిజం, వ్యక్తిగత పనులపై రాష్ట్రానికి వచ్చారని మంత్రి యోగేశ్ కదమ్ వెల్లడించారు. పాక్ జాతీయుల్లో కొందరు ఎనిమిది నుంచి పదేళ్లుగా భారత్‌లోనే ఉంటు-న్నారని అన్నారు. కొందరు వివాహం చేసుకోగా.. మరికొందరు పాకిస్థాన్ పాస్‌పోర్టును సరెండర్ చేసి భారత పౌరసత్వం (ఒశ-ష౹÷ఱూ) కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. స్వల్పకాలిక వీసాలపై వచ్చిన వారు ఏప్రిల్ 27లోగా వెళ్లిపోవాలని సూచించామని యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. వైద్యం కోసం వచ్చిన వారికి మాత్రం అదనంగా మరో రెండు రోజులు గడువు ఉంటు-ందన్నారు. ఇదిలాఉంటే, పహల్గాంలో ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉందని పేర్కొన్న భారత్.. మన దేశంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. అట్టారీ-వాఘా సరిహద్దును మూసివేస్తున్నట్లు- ప్రకటించింది.

## కాశ్మీర ఘటనతో ఆగిన పెళ్లి బాజా

### రాజస్థాన్ యువకుడితో..పాక్ అమ్మాయి పెళ్లి

జయపుర,ఏప్రిల్26(సాక్ష్యం):
భారత్- పాక్ సంబంధాలు బాగా దెబ్బ తిన్న ఈ నేపథ్యంలో.. ఓ యువకుడి పెళ్లి అర్థాంతంగా ఆగిపోయింది. బరాత్‌తో పాక్‌లోకి ఎంట్రీ ఇద్దామనుకున్న వరుడికి సైన్యం షాక్ ఇచ్చింది. పెళ్లీ లేదు.. గిల్లీ లేదు పొమ్మంటూ వెనక్కు పంపేసింది. ఈ సంఘటన రాజస్తాన్‌లోని బార్మర్‌కు చెందిన సైన్‌తాన్ సింగ్ జీవితంలో చోటు-చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. రాజస్తాన్‌లోని బార్మర్‌కు చెందిన 25 ఏళ్ల సైన్‌తాన్ సింగ్‌కు పాకిస్తాన్, సింధు ప్రావిన్స్‌లోని అమర్ కోట్ జిల్లాకు చెందిన కేశర్ కన్వర్ అనే యువతితో నాలుగేళ్ల క్రితం పెళ్లి నిశ్చయం అయింది. నిశ్చితార్థం కూడా పూర్తయింది. పాకిస్తాన్ వెళ్లడానికి వీసాలు అ÷-లపై చేసి, క్లియరెన్స్ రావడానికి మూడు సంవత్సరాలు పట్టింది. ఫిబ్రవరి 18వ తేదీన వీసా క్లియరెన్స్ వచ్చింది. దీంతో ఏప్రిల్ 30వ తేదీన పెళ్లి ఫిక్స్ అయింది. గురువారం పెళ్లి బంధుజనం బరాత్‌తో వాఘా బార్డర్ దగ్గరకు చేరుకున్నారు. అయితే, సైనికాధికారులు వారిని పాకిస్తాన్‌లోకి వెళ్లనివ్వలేదు. ఎంత బతిమలాడినా ఒప్పుకోలేదు. వెనక్కు తిప్పి పంపేశారు. దీంతో వరుడు షాక్ తిన్నాడు. నాలుగేళ్ల ఎదురు చూపులకు బ్రేక్ పడటంతో కన్నీళ్లు పెట్టు-కున్నాడు. సైన్‌తాన్ సింగ్ మాట్లాడుతూ.. 'మేము ఈ పెళ్లి కోసం నాలుగేళు ఎదురు చూశాం. అన్ని లీగల్ పద్ధతుల్ని ఫాలో అయ్యాము. అయినా ఇప్పుడిలా జరిగింది. అంతా ఒక్క సారిగా కుప్పకూలిపోయింది. తర్వాత ఏం జరుగుతుందో అర్థం కావటం లేదు. ఏం చేయాలో కూడా అర్థం కావటం లేదు' అంటూ బాధపడ్డాడు.

## రజతోత్సవ సభకు తరలి రండి

### మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పిలుపు

నాగర్‌కర్నూల్,ఏప్రిల్26(సాక్ష్యం): రాజకీయాలు, సిద్ధాంతాలు పక్కనపెట్టి 60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ అన్ని సందర్భాల్లో తెలంగాణ ప్రజలకు గుండె ధైర్యాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. 24 ఏళ్లపాటు ఎన్నో పోరాటాలు చేసి స్వరాష్ట్రం సాధించి, ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వంలో ఉండి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని తెలిపారు. కేసీఆర్ మాట వినాలని, ఆయన మాట వింటే గుండె నిండా ధైర్యం వస్తదని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజలు కేసీఆర్ మాటలు వింటే కాంగ్రెస్ అరాచక పాలన అంతమవుతదనే భరోసా కలుగుతుందని వెల్లడించారు. ఎల్కతుర్తిలో జరగబోతున్న సభ ఆషామాషీ సభ కాదు. దేశ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే మహాసభగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ-వార్డుల్లో పార్టీ శ్రేణులు గులాబీ జెండాలు ఎగురవేసి బయలుదేరాలని సూచించారు. సభ స్థలికి సమయం కంటే ముందుగానే చేరుకోవాలని సూచించారు.

# దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

### 16నెలల కాంగ్రెస్ పాలనలో రాచిరంపాన పెట్టారు

### ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్

హైదరాబాద్,ఏప్రిల్ 26(సాక్ష్యం):
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు




మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ-ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు- పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు.
సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణలో ఎండలకు తోడు వర్షాలు

### భిన్నమైన వతావరణం ఉంటుందని వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం):
తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో భిన్న వాతావరణ పరిస్థితులు ఉండబోతున్నాయి. అధిక ఎండలతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.



బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు, రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షంతోపాటు ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది వాతావరణ శాఖ. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పలు జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది . పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడు, ఖమ్మం జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పాటు-పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇక హైదరాబాద్ , దాని చుట్టు- పక్క న ప్రాంతాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.
ఈ జిల్లాలకు కూడా ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు అధికంగా ఎండలు ఉండే ఛాన్స్ ఉందని తెలిపింది. ముఖ్యంగా సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగాం, వరంగల్ జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది. సాయంత్రం వేళల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలెర్ట్ జారీ చేసిన జిల్లాల్లో 40నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని అంచనా వేసింది.

## మస్కిటో కాయిల్ పొగతో ఊపిరాడక బాలుడు మృతి

### మరో బాలిక నీలోఫర్‌లో చికిత్స

హైదరాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం): రంగారెడ్డి జిల్లా హయత్ నగర్‌లో విషాద ఘటన జరిగింది. దోమలు ఎక్కువగా ఉండడంతో ఇంట్లో పరుపు మీద దోమల కాయిల్ పెట్టి పడుకున్నారు. అయితే ఆ దోమల కాయిల్ దురదృష్టవశాత్తూ కిందపడడంతో పరుపుకి అంటుకోవడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. ఊపిరాడక రెహమాన్(4) అనే బాలుడు మృతి చెందాడు. మరో బాలిక ఫాతిమా (5) పరిస్థితి విషమంగా ఉంది. బాలికను నీలోఫర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దోమల కాయిల్స్, ఇతర మందులకు కొత్తలో కాస్త ఫలితం ఉంటు-న్న ఆ తర్వాత వీటికి అవి అలవాటు-పడిపోతున్నాయి. దీంతో ఎన్ని దోమల మందులు వాడినా ఫలితం ఉండటం లేదు. దోమల నివారణకు వాడే కాయిల్స్, స్ప్రేలు, లిక్విడ్స్, రెపెల్లెంట్స్ ఏదైనా సరే.. పిల్లలు గదిలో లేనప్పుడే వాడాలి. ఒకవేళ పిల్లలు ఇంట్లో ఉంటే గదిలో పెడితే వారికి అనారోగ్యం తప్పదు. దీని వల్ల దోమలు లోపలికి రాకుండా ఉంటాయి. పరుపు దగ్గర పెట్టడం వల్ల ఎంత ఘోరం జరిగిందో ఈ ఘటన చెప్పకనే చెప్పింది.

## బలూచీస్థాన్‌లో ఆర్మీ కాన్వాయ్‌పై దాడి

### పదిమంది సైనికుల దుర్మరణం

ఇస్లామాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం): బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ(బిఎల్ఎ) ఉగ్రవాదులు మరోసారి పాకిస్థాన్ ఆర్మీపై దాడికి తెగబడ్డారు. పాకిస్థాన్ ఆర్మీ కాన్వాయ్‌పై బెలూచ్ ఫ్రీడమ్ ఫైటర్స్ చేసిన దాడిలో 10 మంది సైనికులు మృతి చెందినట్లు- సమాచారం. ఈ దాడిలో ఆర్మీ కాన్వాయ్‌లోని ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇది బలూచ్ విప్లవకారుల యుద్ధం అని ప్రకటించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోని బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ స్వయంగా విడుదల చేసింది. ఈ వీడియోలో పేలుళ్ళ, కాల్పుల శబ్దాలు, ధ్వంసమైన పాక్ ఆర్మీ వాహనాలు కనిపిస్తున్నాయి. ఇది కేవలం ప్రారంభం మాత్రమే బిఎల్ఎ వెల్లడించింది. పాక్ ఆర్మీకి ఇకపై భద్రత ఉండదు అని.. తమ హక్కుల కోసం చివరిదాక పోరాడుతామని బెలూచ్ ఫ్రీడమ్ ఫైటర్స్ ప్రకటించారు. అయితే పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి ఈ దాడిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

## హైదరాబాద్ విడిచి వెళ్లండి

### పాక్ పౌరులకు పోలీసుల నోటీసులు

హైదరాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం): ఆదివారంలోగా హైదరాబాద్‌ను విడిచి వెళ్లిపోవాలని ... హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. వీరు షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటు-న్నట్లు- గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు గుర్తించారు.

## పోస్టర్ల తొలగింపు సాధారణ ప్రక్రియ: రంగనాథ్

హైదరాబాద్,ఏప్రిల్26(సాక్ష్యం): ఆదివారం వరంగల్ లో బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో.. ఆ సభకు సంబంధించిన పోస్టర్లను హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో పోస్టర్లు ఏర్పాటు చేశారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో పోస్టర్లను హైడ్రా సిబ్బంది కొంతమంది తొలగించారు. బిఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్లను తొలగిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైదరాబాద్‌లో పోస్టర్ల తొలగింపు సాధారణంగా జరిగే పక్రియలో భాగమేనన్నారు. పోస్టర్ల తొలగింపు ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేస్తామని ఆయన చెప్పారు.

## అగ్నిప్రమాదంలో 30 గుడిసెలు దగ్ధం

రంగారెడ్డి,ఏప్రిల్26(సాక్ష్యం): హయత్‌నగర్ పరిధిలోని కుంట్లూరులో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. రావి నారాయణ రెడ్డి కాలనీ సమీపంలో పేదలు వేసుకున్న గుడిసెల్లో ఈ ప్రమాదం చోటు- చేసుకుంది. మంటలు వ్యాపించి ఇప్పటికే 30కి పైగా గుడిసెలు దగ్ధమయ్యాయి. కొన్ని గుడిసెల్లో గ్యాస్ సిలిండర్లు పేలడంతో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. భారీగా మంటలు చూసి స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంధి ఘటనస్థలికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## బాణాసంచా పేలి నలుగురు మృతి

చెన్నై,ఏప్రిల్26(సాక్ష్యం): తమిళనాడు కంజనాయక్‌పట్టి గ్రామంలో శుక్రవారం ఒక ఆలయం సమీపంలో ప్రమాదవశాత్తు బాణసంచా పేలిన ఘటనలో ఇద్దరు బాలురు సహా నలుగురు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటు-ంబాలకు రూ. 3 లక్షల చొప్పును పరిహారం ప్రకటించారు. ద్విచక్ర వాహనంలో ద్రౌపది అమ్మన్ గుడికి ఓ వేడుక సందర్భంగా గన్నీ బ్యాగులో టపాసుల బండల్స్ తీసుకెళుతుండగా శుక్రవారం రాత్రి 8.50కి అంటు-కుని పేలుడు సంభవించింది. కంజనాయకన్‌పట్టీ- గ్రామంలోని పూసరిపట్టి బస్ స్టాండ్ వద్ద ఈ దుర్ఘటన చోటు-చేసుకుందని పోలీసులు తెలిపారు.

## ఎపిలో స్కీములు కాదు..అన్నీ స్కాములే

### ఊరూపేరు లేని ఉర్సాకు వేలకోట్ల భూములు

### దీనిపై సిబిఐ విచారణ జరిపించాల్సిందే

### వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి

అమరావతి,ఏప్రిల్26(సాక్ష్యం):
ఏపీలో స్కీములు లేవు కానీ.. స్కాములు మాత్రం విచ్చలవిడిగా ఉన్నాయంటూ వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి మండిపడ్డారు. ఇసుక, మట్టి, లిక్కర్, మైనింగ్, రాజధాని పనుల్లో సైతం అవినీతి విలయ తాండవం చేస్తోందన్నారు. ప్రభుత్వంలోని పెద్దలకు వారి సన్నిహితులకు కారుచౌకగా భూములు కట్టబెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కనీసం ఒక టీ కంటే తక్కువ ఖర్చుకు భూములు దోచిపెడుతు న్నారని దుయ్యబట్టారు. అమరావతిలో జిప్లస్ 1 బిల్డింగ్‌లు కట్టేందుకు అధిక ధరలకు తన అనుంగులకు చంద్రబాబు కట్టబెట్టారు. వారి ద్వారా హైదరాబాద్‌లో ఒక బిల్డింగ్, మంగళగిరిలో పార్టీ కార్యాలయం కట్టించుకున్నారు. -టె-క్నాలజీ కంపెనీల పేరుతో చంద్రబాబు తన మనుషులకు భూములు దోచిపెడుతు న్నాడు. ఊరూ పేరులేని ఉర్సా కంపెనీకి 3 వేల కోట్ల ఖరీదైన భూమిని కట్టబెట్టారు. ఏం అర్హత ఉందని... ఉర్సాకు 59.65 ఎకరాలు కేటాయించారు అంటూ శివశంకర్‌రెడ్డి నిలదీశారు. 2024 సెప్టెంబర్ 27వ తేదీన అమెరికాలో ఉర్సా కంపెనీ రిజిస్టర్ అయ్యింది. అక్టోబర్‌లో లోకేష్ పర్యటన తర్వాత పెట్టు-బడులు వచ్చేస్తున్నాయంటూ ఓ కథ అల్లారు. ఈ ఏడాది ఫిబ్రవరి 19వ తేదీన భారత దేశంలో ఉర్సా కంపెనీ రిజిస్టర్ చేసుకుంది. డబుల్ బెడ్ రూమ్ ఇంటిలో ఉర్సా కంపెనీ కార్యాలయం ఉ




ంది. పది లక్షల రూపాయల మూలధనం పెట్టు-బడితో ఉర్సా కంపెనీ పెట్టారు. అరసెంటు- భూమి కూడా కేటాయించే అర్హత కూడా ఉర్సాకు లేదు. ఆఫీస్ కూడా లేని ఉర్సాకు మూడువేల కోట్ల రూపాయలు భూములు కట్టబెడతారా?' అంటూ శివశంకర్‌రెడ్డి ప్రశ్నించారు. సెంచ్యూరీ కంపెనీ పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసి పారిపోయిన వ్యక్తులు అబ్బూరి సతీష్. ఉర్సా కంపెనీ కేటాయింపులపై ఇంత రచ్చ నడుస్తుంటే ప్రభుత్వం, సీఎం, మంత్రులు ఎందుకు స్పందించరని అన్నారు. ప్రభుత్వానికి బదులు ఉర్సా కంపెనీ ప్రతిథులు ఎలా సమాధానం చెబుతారని అన్నారు. ప్రైవేట్ కంపెనీని టీడీపీ పార్టీ ఎందుకు భుజాన వేసుకుంటుంది?. గుమ్మడికాయల దొంగలు ఎవరంటే భుజాలు తడుముకోవడం దేనికి?. మూడు వేల కోట్ల రూపాయలు భూములు కేటాయింపులో ఎవరెవరికి ఎంత వాటాలు వెళ్లాయి? ఈ వాటాల లెక్కలు తేలాల్సిందే అని శివశంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఉర్సాకు భూముల కేటాయింపు అతిపెద్ద కుంభకోణం ఉందని, ఉర్సా భూ కుంభకోణం పై సీబిఐతో విచారణ జరిపించాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నీ ప్రైవేట్ పరం చేసేస్తున్నారు. భవిష్యత్తు ఆదాయాన్ని దృష్టిలో పెట్టు-కుని ఏపీఎండీసీ 9 వేల కోట్ల రుణంతీసుకున్నారు. రోడ్లను సైతం ప్రైవేట్ పరం చేస్తోంది. రాజధానిలో ప్రజల సొమ్ముతో చంద్రబాబు ఐదెకరాల్లో ఇల్లు కట్టుకుంటున్నారని శివశంకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## థైరాయిడ్‌తో బాధపడుతున్నారా



మన శరీరంలో ఉన్న గ్రంథుల్లో థైరాయిడ్ గ్రంథి కూడా ఒకటి. ఇది గొంతు మీద సీతాకోక చిలుక ఆకారంలో ఉంటుంది. ఇది అనేక విధులను నిర్వహిస్తుంది. శరీర మెటబాలిజంను, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది. థైరాయిడ్ పనితీరులో అసమతుల్యతలు ఉంటే తద్వారా శరీరం మొత్తంపై ప్రభావం పడుతుంది. మన శరీర మెటబాలిజం, నిర్మాణం, శక్తి స్థాయిలకు అవసరం అయిన అనేక క్రియలను థైరాయిడ్ నిర్వహిస్తుంది. ఈ క్రమంలోనే శరీరంలో థైరాయిడ్ గ్రంథి పనితీరు కొందరికి మంద గిస్తుంది. దీంతో థైరాయిడ్ వచ్చిందని అంటారు. శరీరంలో ఐయోడిన్ స్థాయిలు తగ్గితే థైరాయిడ్ సమస్య వస్తుంది. అందుకనే అయోడిన్ ఉన్న ఉప్పును తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల థైరాయిడ్ పనితీరు మెరుగు పడుతుంది.

పప్పు దినుసులు, బీన్స్..పప్పు దినుసులు, బీన్స్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో అయోడిన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్ పనితీరును మెరుగు పరుస్తుంది. వీటిని రోజువారి ఆహారంలో సలాడ్స్ లేదా సూప్స్‌లో తీసుకోవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అలాగే మీరు తినే ఆహారంలో అయోడైజ్డ్ ఉప్పు ఉండేలా చూసుకోవాలి. ప్రస్తుతం చాలా వరకు కంపెనీలు అయోడైజ్డ్ ఉప్పును తయారు చేస్తున్నాయి. ఉప్పులో కచ్చితంగా అయోడిన్‌ను కలపాలని ఎప్పటి నుంచో ప్రభుత్వం ఆదేశాలు అమలులో ఉన్నాయి. కనుక అన్ని కంపెనీలు అయోడైజ్డ్ సాల్ట్‌ను మాత్రమే తయారు చేస్తున్నాయి. కాబట్టి మీరు వాడుతున్న ఉప్పు అయోడైజ్డ్ సాల్ట్ అవునా, కాదా.. అన్న విషయాన్ని నిర్ధారించుకుని వాడాలి.

# ఈ డ్రింక్స్‌ను తాగండి..

## ఎంతో మేలు కలుగుతుంది..!



**చాలా మంది ఉదయం నిద్ర లేచిన వెంటనే తమ రోజును టీ లేదా కాఫీతో ప్రారంభిస్తారు. కొందరు రోజు మొత్తం టీ లేదా కాఫీలను అదే పనిగా తాగుతుంటారు కూడా. అయితే టీ, కాఫీలను మోతాదుకు మించి తాగితే ఆరోగ్యానికి చేటు చేస్తాయి. శరీరంలో కెఫీన్ స్థాయిలు పెరిగిపోతాయి. ఇది అనేక అనారోగ్యాలకు దారి తీస్తుంది. శరీరంలో కెఫీన్ పెరిగితే జీర్ణ సమస్యలు వస్తాయి. గుండె దడగా ఉంటుంది. బీపీ పెరిగిపోతుంది. రాత్రిపూట నిద్ర సరిగ్గా పట్టదు.**

ఇలా శరీరంలో అధికంగా ఉండే కెఫీన్ మనకు అనేక రకాలుగా హాని చేస్తుంది. అయితే టీ, కాఫీ తాగకపోతే ఎలా..? వాటిని తాగకుండా ఎలా ఉండగలం..? అని అనుకునే వారు ఇప్పుడు చెప్పబోయే పలు డ్రింక్స్‌ను తాగవచ్చు. వీటిని టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా సేవించవచ్చు. వీటిల్లో ఎలాంటి హానికర సమ్మేళనాలు ఉండవు. కనుక ఈ డ్రింక్స్‌ను తాగితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

### గ్రీన్ టీ..

టీ, కాఫీలకు బదులుగా గ్రీన్ టీని తాగడం అలవాటు చేసుకోండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. కమోమిల్, పెప్పర్ మింట్, మందార పువ్వులతో చేసిన హెర్బల్ టీలను సేవిస్తుండాలి. టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా ఈ పానీయాలను సేవించవచ్చు. ఇవి జీర్ణ క్రియను మెరుగు పరుస్తాయి. వీటిల్లో కెఫీన్ ఉండదు. ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తాయి. టీ లేదా కాఫీకి ప్రత్యామ్నాయంగా మచా టీని కూడా సేవించవచ్చు. ఇది ఆకుపచ్చ రంగులో ఉంటుంది. అంత ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ టీని తాగితే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. ఈ టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని శక్తి స్థాయిలను పెంచుతాయి.

### పసుపు టీ..

టీ లేదా కాఫీలకు బదులుగా పసుపు టీని కూడా తాగవచ్చు. కాస్త పసుపును నీటిలో వేసి మరిగించి తాగాల్సి ఉంటుంది. పసుపులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. పసుపు రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానేలా చేస్తుంది. దాల్చిన చెక్క, యాలకులు, అల్లం వేసి తయారు చేసిన కషాయాన్ని టీ లేదా కాఫీకి బదులుగా తాగవచ్చు. ఇది జీర్ణక్రియను పెంచుతుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

### కొబ్బరి నీళ్లు..

కొబ్బరి నీళ్లను కూడా టీ, కాఫీలకు మంచి ప్రత్యామ్నాయం అని చెప్పవచ్చు. మీకు టీ లేదా కాఫీ తాగాలని అనిపిస్తే కొబ్బరి నీళ్లను ఒక గ్లాస్ తాగండి చాలు, ఎంతో మేలు జరుగుతుంది. ఈ నీళ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కనుక బరువు పెరుగుతామన్న భయం ఉండదు. అలాగే కొబ్బరి నీళ్లను తాగితే శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. ఎండ వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని వేడి తగ్గి చల్లగా మారుతుంది. ఇక టీ, కాఫీలకు బదులుగా వెజిటబుల్ జ్యూస్‌ను కూడా తాగవచ్చు. కీరదోస, నిమ్మ, టమాటా, బీట్‌రూట్, క్యారెట్ వంటివి వేసి జ్యూస్ తయారు చేసి తాగితే మంచిది. ఈ జ్యూస్ వల్ల పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి మన శరీరానికి కావల్సిన విటమిన్లు, మినరల్స్‌ను అందిస్తాయి. కనుక ఈ పానీయాలను మీరు టీ లేదా కాఫీకి బదులుగా సేవించవచ్చు. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

# పాలలో నెయ్యి కలిపి తాగితే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

పాలను తాగడం వల్ల ఎన్ని అద్భుతమైన ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా చెబుతారు. ఎందుకంటే ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. కాబట్టే పిల్లల నుంచి పెద్దల వరకు చాలా మంది రోజూ పాలను తాగేందుకు ఇష్టపడతారు. అయితే పాలలో నెయ్యి కలిపి తీసుకుంటే ఎంతో ఉత్తమ ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. పాలలో అర టీస్పూన్ నెయ్యి కలిపి రాత్రి పూట సేవిస్తే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పాలలో నెయ్యి కలిపి తాగితే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. నెయ్యిలో బ్యూటిరిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను పెంపొందిస్తుంది. దీంతో జీర్ణాశయంలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది.

### జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..

మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడంలో మంచి బ్యాక్టీరియా సహాయం చేస్తుంది. దీంతో జీర్ణశక్తి పెరుగుతుంది. అలాగే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు పాలలో నెయ్యి కలిపి రాత్రి పూట తాగితే ఎంతో ఉపయోగం ఉంటుంది. పాలలో ట్రిప్టోఫాన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది నిద్రను ప్రేరేపిస్తుంది. అందుకనే రాత్రి పూట పాలను తాగితే నిద్ర చక్కగా పడుతుందని చెబుతారు. అయితే పాలలో నెయ్యి కలిపి తాగితే ఎంత నిద్ర రాని వారు కూడా గాఢంగా నిద్రపోతారు. ఎందుకంటే నెయ్యి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసిక ప్రశాంతతను అందిస్తుంది. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. కనుక రాత్రిపూట పాలు, నెయ్యి మిశ్రమాన్ని తీసుకుంటే చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రోకి జారుకుంటారు.

### ఎముకల బలానికి..

పాలలో క్యాల్షియం అధికంగా ఉంటుందన్న విషయం తెలిసిందే. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. నెయ్యిలో విటమిన్ కె2 ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారంలో ఉండే క్యాల్షియం ఎముకలకు చేరేలా చేస్తుంది. అందువల్ల పాలలో నెయ్యి కలిపి తాగితే ఎముకలకు ఎంతో మేలు చేస్తుందని చెప్పవచ్చు. ఈ మిశ్రమాన్ని రోజూ తాగితే ఎముకల్లో సాంద్రత పెరుగుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియో పోరోసిస్ వంటి ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల చర్మ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో చర్మం తేమగా మారుతుంది. కాంతివంతంగా తయారై మెరుస్తుంది. చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి.

### రోగ నిరోధక వ్యవస్థకు..

నెయ్యిలో విటమిన్లు ఎ, డి, ఇ ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అందువల్ల ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే శరీరానికి కావల్సిన రోగ నిరోధక శక్తి లభిస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుఉంది. దీంతో దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యలు తగ్గుతాయి. నెయ్యిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి మెదడును యాక్టివ్‌గా ఉంచుతాయి. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరిగేలా చేస్తాయి. పాలలో నెయ్యి కలిపి రోజూ తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యల నుంచి బయట



పడవచ్చు. అయితే అధికంగా బరువు ఉన్నవారు, డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు, కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు ఈ మిశ్రమాన్ని తీసుకోవాల్సి ఉంటుంది.



# ఎక్కువైతే ముప్పే!

**ఎండ మండిపోతున్నది. ఇలాంటి వేడి వాతావరణంలో చల్లచల్లని పానీయాలు తాగాలనిపిస్తుంది. ముఖ్యంగా, చెరకు రసం.. అమృతంలా కనిపిస్తుంది. అందుకు తగ్గట్టు అనేక ప్రయోజనాలనూ అందిస్తుంది. అయితే, వేసవితాపం నుంచి ఉపశమనం ఇస్తుందని గ్లాసులకు గ్లాసులు తాగేయడం ఏమంత మంచిదికాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐసీఎంఆర్ కూడా ఇదే చెబుతున్నదని అంటున్నారు.నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్‌ఎస్, ఇంగ్లాండ్) సూచనల ప్రకారం.. పెద్దవాళ్లు రోజుకు 30 గ్రా. కంటే ఎక్కువ చక్కెరను తీసుకోవద్దు. 7 నుంచి 10 ఏళ్ల పిల్లలు 24 గ్రా. కంటే తక్కువగా, 4 నుంచి 6 ఏళ్ల పిల్లలు 19 గ్రా. కన్నా తక్కువగా చక్కెరను తీసుకోవాలి.**

ఆ పరిమితి దాటితే.. ఆరోగ్యానికి హానికరం. అయితే, 100 మి.లీ చెరకు రసంలో 13 నుంచి 15 గ్రా. చక్కెర ఉంటుందని పరిశోధనల్లో తేలింది. ఈక్రమంలో రోజుకు రెండుగ్లాసుల చెరకు రసం తీసుకున్నా.. 400 – 450 మి.లీ తాగినట్లే! ఈ లెక్కన శరీరంలోకి 45 – 50 గ్రా. చక్కెర చేరుతుంది. ఇది దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) కూడా ఇదే విషయం వెల్లడించింది.

### పరిమితి ఉంటేనే..

చెరకు రసం ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలుచేస్తుంది. అయితే, పరిమితి దాటితే.. అనారోగ్యం కలుగుతుంది. చెరకు రసంలో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, ఐరన్, పొటాషియం, భాస్వరం, కాల్షియం, మెగ్నీషియం, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి.. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. జీర్ణ సమస్యలతోపాటు మలబద్ధకాన్నీ నివారిస్తాయి. దంతాలు, ఎముకలకు బలాన్ని ఇస్తాయి. చెరకు రసం.. అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించి, గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తుంది.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

అయితే ప్రోటీన్ల లోపం ఉందేమో చెక్ చేసుకోండి..! మన శరీరానికి స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు రెండూ అవసరం అన్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ప్రోటీన్లు స్థూల పోషకాల కిందకు వస్తాయి. అంటే ప్రోటీన్లను మనం నిత్యం ఎక్కువ మొత్తంలో తీసుకోవాలన్నమాట. ప్రోటీన్లు మన శరీంలో అనేక విధులను నిర్వహిస్తాయి. ప్రోటీన్ల వల్ల జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. అలాగే కండరాలు అభివృద్ధి చెందుతాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. అయితే కొందరు నిత్యం కార్బొహైడ్రేట్లు లేదా కొవ్వులను అధికంగా తింటుంటారు. ప్రోటీన్లను సరిగ్గా తీసుకోరు. దీంతో ప్రోటీన్ల లోపం ఏర్పడుతుంది. ఇది వస్తే ప్రమాదంలో పడినట్లే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక ప్రోటీన్ల లోపం ఏర్పడకుండా చూసుకోవాలి. అయితే మన శరీరానికి ప్రోటీన్లు సరిగ్గా లభించకపోతే అప్పుడు మన శరీరం కొన్ని సంకేతాలను తెలియజేస్తుంది. అవేమిటంటే..

### జుట్టు ఆరోగ్యం..

ప్రోటీన్లను సరిగ్గా తీసుకోకపోతే మన శరీరంలోని కండరాలకు శక్తి సరిగ్గా లభించదు. దీంతో కండరాలు బలహీనంగా మారి నొప్పి వస్తాయి. రోజూ మీరు చేసే చిన్న చిన్న పనులను కూడా చేయలేకపోతుంటారు. కండరాలను టచ్ చేస్తే చాలు తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఈ లక్షణాలు కనిపిస్తుంటే ప్రోటీన్ల లోపం వచ్చిందని అర్థం చేసుకోవాలి. అలాగే ప్రోటీన్ల లోపం జుట్టు ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిస్తుంది. ప్రోటీన్ల లోపం ఉంటే జుట్టుకు పోషణ లభించదు. దీంతో జుట్టు పలుచగా మారుతుంది. బలహీనమవుతుంది. జుట్టు నిర్జీవంగా కనిపిస్తుంది. జుట్టు కుదుళ్లు కూడా బలహీనంగా మారి జుట్టు రాలుతుంది. ఈ లక్షణాలు కనిపిస్తున్నా కూడా ప్రోటీన్ల లోపం ఉందని అర్థం చేసుకోవాలి.


### రోగ నిరోధక వ్యవస్థ..

మన శరీర రోగ నిరోధక వ్యవస్థ సాఫీగా పనిచేయాలంటే అందుకు ప్రోటీన్లు అవసరం అవుతాయి. అయితే ప్రోటీన్ల లోపం ఉంటే దాని ప్రభావం రోగ నిరోధక వ్యవస్థపై కూడా పడుతుంది. దీంతో ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఫలితంగా తరచూ దగ్గు, జలుబు, ఫ్లూ బారిన పడుతుంటారు. లేదా ఈ వ్యాధులు వస్తే ఒక పట్టాన తగ్గవు. నెలల తరబడి అలాగే ఉంటాయి. ఈ లక్షణాలు కూడా ప్రోటీన్ లోపాన్ని తెలియజేస్తాయి. అలాగే ప్రోటీన్ల లోపం ఉంటే శరీరానికి శక్తి సరిగ్గా లభించక తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. చిన్న పని చేసినా కూడా విపరీతంగా అలసిపోతారు. మెట్లు ఎక్కలేకపోతుంటారు. ఆయాసం వస్తుంది. శరీరంలో శక్తి స్థాయిలు తగ్గినట్లు అనిపిస్తుంది. బలహీనంగా మారిపోతారు. ఇవన్నీ ప్రోటీన్ల లోపం ఉందని చెప్పే లక్షణాలే.

### నొప్పులు, వాపులు..

ప్రోటీన్ల లోపం ఉంటే ఉన్నట్లుండి సడెన్ గా బరువు పెరగడమో లేదా తగ్గడమో జరుగుతుంది. అధిక బరువు ఉన్నవారు బరువును తగ్గించుకోలేకపోతుంటారు. అలాగే పాదాలు, అర చేతులతోపాటు శరీరంలోని ఇతర భాగాల్లోనూ వాపులు కనిపిస్తాయి. ఆ ప్రాంతంలో నొక్కితే సొట్టపడి చర్మం లోపలికి పోతుంది. ఆయా భాగాల్లో విపరీతమైన నొప్పి ఉంటుంది. నొప్పిని భరించలేకపోతుంటారు. ప్రోటీన్ల లోపం కారణంగా శరీరంలో ద్రవాల అసమతుల్యత ఏర్పడి అలా జరుగుతుంది. కనుక ఈ లక్షణాలను కూడా ప్రోటీన్ల లోపంగానే భావించాలి. ప్రోటీన్ల లోపం ఉంటే గోర్లకు సరిగ్గా పోషకాలు లభించవు. దీంతో గోర్లు బలహీనంగా మారి విరిగిపోతుంటాయి. గోర్లు పలుచగా మారిపోతాయి. అలాగే కొందరి గోర్ల రంగు కూడా మారుతాయి. ఇలా పలు లక్షణాలను బట్టి ప్రోటీన్ల లోపం వచ్చిందని అర్థం చేసుకోవచ్చు. డాక్టర్ వద్దకు వెళితే సరైన చికిత్స అందిస్తారు. ప్రోటీన్ల లోపం పోవాలంటే ప్రోటీన్లు ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది.







# సాయి కిశోర్ ప్రదర్శన నన్ను బాగా ఆకట్టుకుంది

## కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది
## ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి

ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన చేస్తూ అభిమానులను నిరాశపరుస్తోంది. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో ఆరింటిలో ఓడి పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో నిలిచింది. అయితే తాజాగా చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచులో విజయం సాధించి ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవం చేసుకుంది. అయితే మ్యాచ్ అనంతరం ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ జట్టు.. మెగా వేలంలో ఓ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ను దక్కించుకునేందుకు తీవ్రంగా పోటీ పడిందని, కానీ కొనుగోలు చేయలేక పోయిందని చెప్పాడు.గుజరాత్ టైటాన్స్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ రవిశ్రీనివాసన్ సాయి కిశోర్ ప్రదర్శన తనను బాగా ఆకట్టుకుందని తెలిపాడు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి. "కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది. అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ముంబై జట్టులో మిచెల్ శాంట్నర్, పంజాబ్ కింగ్స్ తరఫున హర్‌ప్రీత్ బ్రార్ మంచిగా ఆడుతున్నారు. ఇక సాయి కిశోర్ అద్భుతం. మెగా వేలంలో అతడిని కొనుగోలు చేసేందుకు బాగా ప్రయత్నించాం. చాలా దగ్గరి వరకు వెళ్లాం. అతడు మా జట్టులో ఉండాలని కోరుకున్నాం. పరిమిత ఓవర్ల క్రికెట్ లో మంచి బౌలర్‌కు కావాల్సిన అన్ని లక్షణాలు ఆయనలో ఉన్నాయి. అతడు చాలా ధైర్యంగా ఆడతాడు. బంతిని బాగా తిప్పగలిగే సామర్థ్యం ఉంది. పేస్ మార్చగలిగే సామర్థ్యం ఉంది. ఇతడు ఆడే విధానం.. ఇతర స్పిన్నర్లుకు ఓ టెంప్లెట్ సెట్ చేస్తుంది. పోటీ పడి మరీ ఎలా విజయం సాధించొచ్చో అతడు చూపించగలడు. మంచి బ్యాటింగ్ పిచ్‌లపై కూడా అతడు మంచి ప్రదర్శన చేశాడు," అని వెట్టోరీ పేర్కొన్నాడు.ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్ వర్సెస్ హైదరాబాద్ జట్టు మధ్య జరిగిన మ్యాచులో కిశోర్.. నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ వికెట్లు తీశాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 24 పరుగులే ఇచ్చాడు. దీని గురించి వెట్టోరీ మాట్లాడుతూ.. "అతడు హైదరాబాద్ కు వచ్చి మా జట్టుపై అద్భుతంగా, అసాధారమైన బౌలింగ్ చేశాడు. అతడు అద్భుతంగా రాణిస్తున్నాడని నేను అనుకుంటున్నాను." అని వెట్టోరి అన్నాడు. కాగా, వేలంలో గుజరాత్ టైటాన్స్.. రైట్ టు మ్యాచ్ కార్డ్ ఉపయోగించి కిశోర్ ను రూ.2 కోట్లకు దక్కించుకుంది. అతడు 8 మ్యాచుల్లో 12 వికెట్లు తీశాడు.హైదరాబాద్ జట్టు స్పిన్ విభాగం.. ఈ సీజన్ లో ఇప్పటివరకు అంతగా రాణించలేదు. ఓవర్సీస్ లెగ్ స్పిన్నర్ ఆడం జంపా గాయం వల్ల తప్పుకోవాల్సి వచ్చింది. రాహుల్ చాహర్ కేవల ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీ ఏడు మ్యాచులో ఐదు వికెట్లు మాత్రమే తీశాడు. మొత్తంగా 9 మ్యాచుల్లో మూడు విజయాలు అందుకుంది. తమ నెక్స్ట్ మ్యాచును నరేంద్ర మేదీ స్టేడియంలో మే2న గుజరాత్ టైటాన్స్ తో ఆడనుంది.



# ఐపీఎల్‌లో 300 పరుగులు సాధించవచ్చు

## కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ రింకూ సింగ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 44వ మ్యాచ్‌కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ డాషింగ్ బ్యాటర్ రింకూ సింగ్ ఓ కీలక ప్రకటన చేశాడు. ఐపీఎల్‌లో 300 పరుగులు సాధించవచ్చని ఈ స్టార్ ఆటగాడు చెప్పుకొచ్చాడు. ఇది కాకుండా రింకూ సింగ్ తన బ్యాటింగ్ స్థానం గురించి కూడా వెల్లడించాడు. జియో హాట్‌స్టార్‌తో జరిగిన ప్రత్యేక సంభాషణలో జెన్ బోల్డ్ స్టార్ రింకూ సింగ్ ఫినిషర్‌గా తన పాత్ర గురించి మాట్లాడాడు. రింకూ సింగ్ ఎంఎస్ ధోని నుంచి నేర్చుకున్న దాని గురించి కూడా చెప్పుకొచ్చాడు.తాను సాధారణంగా 5 లేదా 6వ స్థానంలో బ్యాటింగ్ చేస్తానని చెప్పాడు. దానికి అలవాటుపడినట్లు రింకూ సింగ్ చెప్పుకొచ్చాడు. తాను ఫిట్‌నెస్‌పై చాలా శ్రద్ధ చూపుతానని తెలిపాడు. ఎందుకంటే ఐపీఎల్‌లో 14 మ్యాచ్ లు ఉన్నాయని.. ఈ క్రమంలోని శరీరాన్ని కాపాడుకోవడం, బాగా కోలుకోవడం తన బాధ్యత అని పేర్కొన్నాడు. మహీ భాయ్ తో తరచుగా మాట్లాడుతుంటానని.. ధోని ప్రశాంతంగా ఉండి మ్యాచ్ పరిస్థితికి అనుగుణంగా ఆడమని చెబుతాడన్నాడు. ఆండ్రీ రస్సెల్ వంటి సీనియర్ ఆటగాళ్ల నుంచి నేర్చుకోవడం ద్వారా బ్యాటర్ గా తాను ఎలా అభివృద్ధి చెందుతున్నానో కూడా రింకూ సింగ్ చెప్పుకొచ్చాడు. రింకూ సింగ్ జట్టు 300 పరుగుల మార్కును దాటే అవకాశాలు కూడా ఉన్నాయని అన్నాడు. ఐపీఎల్ ఎలా అభివృద్ధి చెందిందో చెప్పడానికి గత విజయవంతమైన ఛేజింగ్‌లను రుజువుగా పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో ఆడటం మొదలుపెట్టినప్పటి నుంచి రస్సెల్ ను చూసి నేర్చుకుంటున్నానని.. అతడిని దగ్గరగా గమనిస్తానని చెప్పాడు. ముఖ్యంగా చివరి ఓవర్లో రస్సెల్ ఎలా బ్యాటింగ్ చేస్తాడో, శక్తిని ఉత్పత్తి చేయడానికి తన శరీరాన్ని ఎలా ఉపయోగిస్తాడో చూసి నేర్చుకున్నానని చెప్పాడు. ఐపీఎల్ 300 పరుగులు కూడా సాధ్యమయ్యే స్థాయికి చేరుకుందన్నాడు. గత ఏడాది పంజాబ్ 262 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిందని చెప్పాడు. ఈ సీజన్‌లో అన్ని జట్లు బలంగా ఉన్నాయని.. ఎవరైనా 300 పరుగులు చేరుకోవచ్చని చెప్పాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో భాగంగా 44వ మ్యాచ్ లో కేకేఆర్ పంజాబ్ కింగ్స్ తో తలపడుతోంది. ఈ రోజు(ఏప్రిల్ 26) కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ ఇప్పటివరకు గొప్ప ఫామ్ లో ఉంది. అదే సమయంలో అజింక్య రహానే కెప్టెన్సీలోని కేకేఆర్ గత కొన్ని మ్యాచ్‌లలో ఓటమిని చవిచూసింది.



# చెన్నైపై విజయంతో హైదరాబాద్ ముందడుగు

## ప్లేఆప్స్ చేరాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ గెలవాల్సిందే


ఐపీఎల్ తాజా సీజన్‌లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న రెండు జట్లు తలపడగా వాటిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ గెలిచి కాస్త పరువు నిలబెట్టుకోంది. సొంత మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్ మరో ఓటమిని ఖాతాలో వేసుకుంది. ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోయింది. ఏ రకంగా చూసినా కూడా ఆ జట్టు టోర్నీలో ముందడుగు వేయదు. హైదరాబాద్ గెలిచినా కూడా ప్లేఆఫ్స్ అవకాశాలు కూడా కష్టంగానే ఉన్నాయి. కానీ అవకాశాలను మెరుగుపర్చుకుంది. 5 వికెట్ల తేడాతో చెన్నైపై హైదరాబాద్ విజయం సాధించింది.సొంత గడ్డపై జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ అతి కష్టంగా 154 పరుగులు చేసి ఒక బంతి మిగిలి ఉండగానే ఆలౌటైంది. బ్యాటింగ్ ఫామ్‌లో లేకపోవడంతో వరుస ఓటములు ఎదుర్కొంటున్న జట్టు ఈ మ్యాచ్‌లోనూ భారీ స్కోర్ చేయలేదు. ఏ బ్యాటర్ కూడా భారీ స్కోర్ చేయకపోవడం విశేషం. షేక్ రషీద్ గోల్డెన్ డకౌట్ కాగా.. ఆయుశ్ మాత్రే 30 పరుగులతో సత్తా చాటగా.. సామ్ కరన్ (9), శివమ్ దూబే (12), కెప్టెన్ ధోనీ (6), అన్షుల్ (2), నూర్ అహ్మద్ (2) అతి తక్కువ పరుగులు చేశారు. డేవాల్డ్ బ్రేవిస్ 42 పరుగులతో అత్యధిక స్కోరర్‌గా నిలవగా.. అతడికి కొంత సహకరించిన దీపక్ హుడా 22 పరుగులు చేశాడు. విజయం కోసం ఎదురుచూస్తున్న సన్‌రైజర్స్ బౌలర్లు ప్రత్యర్థిని భారీ పరుగులు చేయకుండా నియంత్రించారు. దాదాపుగా అందరూ బౌలర్లు చక్కటి బౌలింగ్ వేసి స్కోర్ బోర్డుకు కళ్లెం వేసి చివరకు ఆలౌట్ చేశారు. హర్షల్ పటేల్ అద్భుతంగా బౌలింగ్ వేసి నాలుగు వికెట్లను పడగొట్టి చెన్నై బ్యాటర్లను ఊచకోత కోశాడు. కెప్టెన్ కమిన్స్, జయదేశ్ ఉనద్కట్ తలా రెండు వికెట్ల చొప్పున తీయగా.. మెండీస్, షమీ ఒక్కో వికెట్ పడగొట్టారు.చెన్నై నిర్దేశించిన తక్కువ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ 5 వికెట్ల నష్టానికి 18.4 పరుగులు చేసి ఛేదించింది. గెలుపు నల్లేరుపై నడక అయినా కూడా కొంత కష్టపడి గెలిచింది. అభిషేక్ శర్మ ఒక్క పరుగు తీయలేకపోగా ట్రావిస్ హెడ్ 19 పరుగులు చేశాడు. ఇషాన్ కిషన్ 44 పరుగులతో భారీ స్కోరర్‌గా నిలవగా.. క్లాసెన్ 7 పరుగులకే ఔటయ్యాడు. అనికేత్ వర్మ 19 పరుగులు చేయగా.. కమిందు మెండిస్ 32లి పరుగులతో చెలరేగి ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. నితీశ్ కుమార్ 19లి పరుగులు చేశాడు. చెన్నై బౌలర్లు చక్కటి బౌలింగ్ వేసినా కూడా జట్టును ఓటమి నుంచి కాపాడలేకపోయారు. వికెట్లు తీయడానికి చాలా కష్టపడినా కూడా ప్రత్యర్థి బ్యాటర్లు గ్రౌండ్‌లోనే ఉండిపోయారు. చెన్నై తరఫున నూర్ అహ్మద్ 2 వికెట్లు తీయగా.. అన్షుల్, ఖలీల్ చెరో ఒక్కో వికెట్ తీశారు.ఈ సీజన్‌లో అత్యంత పేలవ ప్రదర్శన చేస్తున్న జట్టు చెన్నై సూపర్ కింగ్స్. 9 మ్యాచ్‌లు ఆడి 2 విజయాలు.. 7 ఓటములతో చెన్నై సూపర్‌కింగ్స్ చివరి నుంచి మొదటి స్థానంలో కొనసాగుతోంది. ఈ ఓటమితో ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోయిన చెన్నై ఈ టోర్నీలో ఏ లెక్కల పరంగా చూసినా చెన్నై తదుపరి దశకు చేరదు. ఓటముల్లో చెన్నైతో పోటీ పడుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ విజయంతో కాస్త మెరుగుపడింది.

9 మ్యాచ్‌లు ఆడి మూడింట విజయం సాధించి.. 6 మ్యాచ్‌లను కోల్పోయిన సన్‌రైజర్స్ పరిస్థితి కొంత మెరుగుపడింది. ప్లేఆప్స్ చేరాలంటే ఇకపై ప్రతి మ్యాచ్ తప్పక గెలవాల్సిందే. కానీ ప్రత్యర్థి సొంత గడ్డలో ఓడించి హైదరాబాద్ సత్తా చాటింది.

# పాకిస్థాన్‌తో క్రికెట్ రిలేషన్స్ అన్నీ తెంచుకోవాలి

## భారత జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఎలాంటి క్రికెట్ ఆడొద్దని భారత జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ అన్నాడు. పాకిస్థాన్‌తో అన్ని క్రికెట్ సంబంధాలను భారత్ తెంచుకోవాలని తేల్చి చెప్పాడు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉండటం తమాషా కాదన్న గంగూలీ, ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించకూడదని పేర్కొన్నాడు. ఈ అంశంలో భారత్ తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించాడు. ఇదిలా ఉండగా, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో అన్ని సంబంధాలు తెంచుకుంటంది భారత్. క్రీడల్లోనూ అదే పంథా కొనసాగుతోంది. ఇటీవల బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఎప్పుడూ పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీసులను ఆడబోమని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టంచేశారు.చివరగా 2008లో టీమ్ ఇండియా పాకిస్థాన్‌కు వెళ్లింది. చివరిసారిగా 2012-13లో భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య ద్వైపాకిక్ష సిరీస్ జరిగింది. అప్పట్నుంచి కేవలం తటస్థ వేదికల్లోనే తలపడుతూ వస్తున్నాయి. ఇప్పుడు పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడొద్దనే డిమాండ్లు వస్తున్నాయి.కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై ప్రపంచవ్యాప్తంగా స్పందనలు వస్తున్నాయి. పాక్ క్రికెటర్ డానిష్ కనేరియా స్పందించి ఆ దేశ తీరును ఎండగట్టాడు. అయితే అతడు మినహా పాకిస్థాన్ క్రికెటర్లు ఎవరూ స్పందించలేదు. గత ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా మాత్రం భారత్‌పై అవాకులు చవాకులు పేల్చారు. టోర్నీనే బహిష్కరించాలంటూ పెద్ద మాటలు చెప్పారు. ఇప్పుడు మాత్రం కనీసం ఖండిస్తూ ఒక్క ప్రకటన కూడా చేయలేదు.



# ధోనీని బ్లేమ్ చేయొద్దు!

## సీఎస్కే జట్టు కూర్పుపై ధోనీకి సంబంధం లేదు
## మాజీ ప్లేయర్ సురేశ్ రైనా

2025 ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. తొమ్మిదింట్లో ఏడు ఓటములతో సీఎస్కే దాదాపు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే సీఎస్కే జట్టు కూర్పు, వేలంలో ఆటగాళ్ల కొనుగోలుపై ఆ టీమ్ మాజీ ప్లేయర్ సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. మెగా వేలంలో సరైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవడంలో సీఎస్కే చురుగ్గా వ్యవహరించలేదని రైనా వ్యాఖ్యానించాడు. అయితే ధోనీ ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనేవాడు కాదని గుర్తు చేశాడు.'కాశీ సర్‌కు అడ్మినిస్ట్రేషన్‌వలో 30ఏళ్లకు అనుభవం ఉంది. క్రికెట్ వ్యవహారాలు, ఆటగాళ్లను ఎలా కొనుగోలు చేయాలి, గ్రూప్‌ను ఎలా నిర్వహించాలనే విషయాలపై రూపా మేడమ్‌కు పట్టు ఉంది. అయితే ఈసారి మాత్రం ఎంపిక సరైన విధంగా ఉన్నట్లు అనిపించలేదు. ఇదే అందరి అభిప్రాయం. ధోనీ ఉన్నా కూడా ఇలా ఎందుకు జరిగిందని కొందరు అడుగుతారు. నిజాయతీగా చెప్పాలంటే నేను ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనలేదు. ఆ చర్చల్లో భాగం కాలేదు. ఎప్పుడైనా సరే నేను రిటైన్ చేసుకున్న ప్లేయర్ల గురించే మాట్లాడేవాడిని. ధోనీ కూడా తన నిర్ణయం చెప్పేవాడు. కానీ వేలంలో ఎప్పుడూ భాగం కాలేదు"కోర్ గ్రూప్‌లోని సభ్యులే వేలంలో పాల్గొంటారు. వేలానికి ధోనీ హాజరుకాడు. ఓ నలుగైదుగురు పేర్లను మాత్రమే సూచిస్తాడు. ఎవరిని రిటైన్ చేసుకోవాలో చెబుతాడు. 43 ఏళ్ల వయసులో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన ధోనీ కష్టపడితే మిగిలిన పది మంది ఏం చేస్తున్నారు? అందులో కొందరికి రూ.18 కోట్లు, రూ.17 కోట్లు, రూ.12 కోట్లు దక్కాయి. మేనేజ్‌మెంట్ నమ్మి అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. కానీ, పదే పదే అదే తప్పులతో ఫెయిల్ అవ్వడం చూస్తున్నాం' అని రైనా పేర్కొన్నాడు.అలాగే ధోనీ ఉన్నప్పటికీ మిగిలిన ఆటగాళ్లు రాణిస్తేనే గెలవడం సాధ్యమని పేర్కొన్నాడు. కాగా, ఈ సీజన్‌లో చెన్నై ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడగా, కేవలం రెండే విజయాలు నమోదు చేసింది. 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది.



### ఎలైట్ లిస్ట్‌లో రోహిత్, విరాట్ సరసన ధోనీ

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ మరో అరుదైన ఘతన సాధించాడు. ఇప్పటికే కెరీర్‌లో అనేక రికార్డులు సృష్టించి ధోనీ తాజాగా మరో మైలురాయి అందుకున్నాడు. శుక్రవారం చెపాక్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బరిలోకి దిగిన మహీ ఎలైట్ లిస్ట్‌లో తన పేరు లిఖించుకున్నాడు. ధోనీ తన కెరీర్‌లో 400వ టీ20 మ్యాచ్ ఆడుతున్నాడు. సన్‌రైజర్స్‌తో పోరుతో ధోనీ టీ20ల్లో 400 మ్యాచ్‌ల్లో బరిలో దిగిన ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్లో ఈ మైలురాయి అందుకున్న నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ లిస్ట్ లో టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ అత్యధికంగా 456 మ్యాచ్‌లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. కాగా, 2006లో సౌతాఫ్రికా మ్యాచ్‌తో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఏడాదే భారత్‌కు టీ20 వరల్డ్ కప్ అందిచిన భారత తొలి కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా ఐపీఎల్‌లో చెన్నైకు కెప్టెన్‌గా వ్యవహరించిన ధోనీ ఐదుసార్లు (2010, 2011, 2018, 2021, 2023) ఛాంపియన్‌గా నిలిపాడు. అంతర్జాతీయ టీ20ల్లో 98 మ్యాచ్‌లు ఆడిన ధోనీ 1617 పరుగులు చేశారు. ఇక ఐపీఎల్ కెరీర్‌లో 273 మ్యాచ్‌లు పూర్తి చేసుకన్నాడు. ఇందులో 137.67 స్ట్రైక్ రేట్‌తో 5383 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 155 పరుగుల టార్గెట్‌ను ఎస్ఆర్‌హెచ్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇషాన్ కిషన్ (44), కమిందు మెండీస్ (32), అనికేత్ వర్మ (19), నితీశ్ కెడ్డి (19) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన చెన్నై 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. హర్షల్ పటేల్ 4 వికెట్లతో సత్తా చాటాడు. కమిన్స్, ఉనాద్కత్‌తు చెరో 2, షమీ, మెండీస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.




## TFJA ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ & శంకర్ ఐ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత 'ఐ స్క్రీనింగ్' పరీక్షలకు విశేష స్పందన

తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ (TFJA) ఆధ్వర్యంలో శనివారం (ఏప్రిల్ 26 న) ఫీనిక్స్ ఫౌండేషన్ & శంకర్ ఐ హాస్పిటల్ సంయుక్తంగా తెలుగు ఫిలిం చాంబర్‌లో హెల్త్ క్యాంప్ నిర్వహించాయి. జర్నలిస్టులకు 'ఐ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో & యాక్టర్ ప్రియదర్శి, యంగ్ అండ్ డైనమిక్ ప్రొడ్యూసర్ నాగ వంశీ, ఫీనిక్స్ గ్రూప్ డైరెక్టర్ అవినాష్ చుక్కపల్లి, శంకర్ ఐ హాస్పిటల్ యూనిట్ హెడ్ విశ్వ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ప్రియదర్శి, నాగ వంశీ రిబ్బన్ కట్ చేసి హెల్త్ క్యాంప్ ప్రారంభించగా... అనంతరం ఫీనిక్స్ గ్రూప్ డైరెక్టర్ అవినాష్ చుక్కపల్లి, శంకర్ ఐ హాస్పిటల్ యూనిక్ హెడ్ విశ్వమోహన్, TFJA ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్ రఘు, జనరల్ సెక్రటరీ వై.జె. రాంబాబు చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన జరిగింది.

హెల్త్ క్యాంప్‌లో భాగంగా ప్రియదర్శి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆయన చూపు పర్ఫెక్ట్ ఆల్ రైట్ అని వైద్యులు తెలిపారు. హెల్త్ క్యాంప్ గురించి ప్రియదర్శి మాట్లాడుతూ... "తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగు ఫిలిం ఛాంబర్‌లో నిర్వహించిన హెల్త్ క్యాంప్‌కు రావడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ క్యాంప్ నిర్వహిస్తున్న అసోసియేషన్ పెద్దలకు, ఫీనిక్స్ ఫౌండేషన్ అవినాష్ చుక్కపల్లి గారికి, శంకర్ ఐ హాస్పిటల్ మోహన్ గారికి థాంక్స్. జర్నలిస్టుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటున్న అసోసియేషన్ పెద్దలకు స్పెషల్ థాంక్స్. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలి" అని చెప్పారు.

శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన 'ఐ స్క్రీనింగ్' హెల్త్ క్యాంప్‌లో జర్నలిస్టులు, వాళ్ల కుటుంబ సభ్యులు 100 మందికి పైగా ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

## చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నంది, కెకె రాధామోహన్, శ్రీ సత్యసాయి ఆర్ట్స్ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ #Sharwa38 లో హీరోయిన్ గా అనుపమ పరమేశ్వరన్- షూటింగ్ త్వరలో ప్రారంభం

చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ #Sharwa38ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కొలాబరేషన్ శర్వా, దర్శకుడు సంపత్ నంది ఇద్దరికీ ఒక ముఖ్యమైన మైల్ స్టోన్ ని చూస్తోంది. ఈ గ్రిప్పింగ్, హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతుంది. ప్రీ-ప్రొడక్షన్ విషయంలో కూడా టీం చాలా జాగ్రత్తలు తీసుకుంది.ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్ శర్వా సరసన హీరోయిన్‌గా నటించడానికి ప్రాజెక్ట్ లోకి వచ్చారు. పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు పేరుగాంచిన అనుపమ చేరిక సినిమా కథనానికి డెప్త్ జోడిస్తుంది. కథలో అనుపమ పాత్ర చాలా కీలకంగా వుండబోతోంది. అనౌన్స్ మెంట్ పోస్టర్ అనుపమన రగ్గడ్ ఇంటెన్స్ అవతార్‌లో 1960ల నాటి సినిమా వరల్డ్ కి సరిపోయేలా దుస్తులు ధరించి కనిపించారు. పోస్టర్ ఆమె పాత్ర కథాంశానికి తీసుకువచ్చే బలం, సంక్లిష్టత గురించి తెలిజేస్తోంది. 1960ల చివరలో ఉత్తర తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో సెట్ చేయబడిన #Sharwa38 ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించబోతోంది. ఈ చిత్రం హై-స్టేక్స్ పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది.ఈ సినిమా కోసం శర్వా స్పెషల్ గా మేకోవర్ అయ్యారు.
#Sharwa38 కి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు, సౌందర్ రాజన్ S సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.





## యంగ్ హీరో నిఖిల్ చేతుల మీదుగా నటి అనితా చౌదరి "మగ్ స్టోరీస్ కేఫ్ అండ్ కిచెన్" ప్రారంభం

పలు హిట్ చిత్రాలతో పాటు, టీవీ కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి, వ్యాఖ్యాత అనితా చౌదరి రెస్టారెంట్ బిజినెస్ లోకి అడుగుపెట్టారు. ఆమె హైదరాబాద్ గచ్చిబౌలిలో "మగ్ స్టోరీస్ కేఫ్ అండ్ కిచెన్" ఏర్పాటు చేశారు. "మగ్ స్టోరీస్ కేఫ్ అండ్ కిచెన్" ను ప్రముఖ యువ హీరో నిఖిల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కల్యాణి మాలిక్ గారు , నటుడు ఉత్తేజ్ గారు , నటి శ్రీలక్ష్ గారు , ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దాము గారు , ప్రొడ్యూసర్ స్రవంతి రవికిషోర్ గారు , రచయిత బీవీఎస్ఎన్ రవి గారు , నటుడు రఘుబాబు గారు , డైరెక్టర్ నందినీ రెడ్డి గారు, ఇలా పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటి అనితా చౌదరి మాట్లాడుతూ - అందరికీ నమస్కారం. నటిగా, వ్యాఖ్యాతగా నేను మీ అందరి ప్రేమను పొందగలగడం సంతోషంగా ఉంది. ఇప్పుడు మగ్ స్టోరీస్ కేఫ్ అండ్ కిచెన్ ను ఏర్పాటు చేశాను. ఇలాంటి ఒక కెఫే పెట్టాలనేది నా డ్రీమ్, చెప్పడమే తడువు మా మగ్ స్టోరీస్ కేఫ్ ప్రారంభించడానికి హీరో నిఖిల్ గారు తనకున్న ఎంతో బిజీ షెడ్యూల్స్ ని పక్కన పెట్టి తన విలువైన సమయాన్ని మా కోసం కేటాయించినందుకు చాలా చాలా థ్యాంక్స్. అలాగే ఇండస్ట్రీలోని ఎంతోమంది స్నేహితులు మరియు ప్రముఖులు నన్ను సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి రావడం నాకు చాలా సంతోషం గా ఉంది.
హైదరాబాద్ అంటేనే మొదటిగా గుర్తు వచ్చేది ఫుడ్ , అలాంటి మా లవర్స్ కోసం మగ్ స్టోరీస్ మీకు వెల్ కమ్ చెబుతోంది. ఆహ్లాదకరమైన వాతావరణంలో కాఫీతో పాటు ఎన్నో కబుర్లు చెప్పుకునేందుకు మా మగ్ స్టోరీస్ మీకోసం వెయిట్ చేస్తోంది.
మరీ ముఖ్యం గా మా ఈ చిరు ప్రయత్నానికి ఎంతో సపోర్ట్ చేసి అండగా నిలబడిన వైల్డ్ వింగ్స్ అధినేత శ్రీ బాలు దూడెం గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. అన్నారు.
మీరంతా నా ప్రయత్నాన్ని సపోర్ట్ చేసి మీ సజెషన్స్ ఇస్తారని కోరుకుంటున్నాం. అన్నారు.

## అమ్మానాన్నల విడాకులు తీవ్రంగా కలచివేసింది

### నటి శృతిహాసన్ మనోగతం



తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీకి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను' అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ , సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రుతి 'కూలీ' సినిమాలో నటిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దీన్ని రూపొందిస్తున్నారు. నాగార్జున, ఉపేంద్ర తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతో ఇది ముస్తాబవుతోంది. ఆగస్టు 14న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

## రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా & దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ & సెల్వమణి సెల్వరాజ్ మల్టీలింగ్వల్ ఫిల్మ్ 'కాంత' నుంచి సముద్రఖని పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్

దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ'కాంత' అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టిస్తూనే ఉంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్లను రిలీజ్ చేసిన తర్వాత మేకర్స్ ఇప్పుడు ఈ చిత్రం నుండి మరొక ముఖ్యమైన పాత్రను పరిచయం చేశారు. వెరీ ట్యాలెంటెడ్ సముద్రఖని పుట్టినరోజును పురస్కరించుకుని, టీం ఈరోజు అతని ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. అద్భుతమైన మోనోక్రోమ్ ప్యాలెట్‌లో ప్రజెంట్ చేసి ఈ పోస్టర్‌లో సముద్రఖని ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. ఈ పోస్టర్ ఇది సినిమా కాల నేపథ్యాన్ని అద్భుతంగా చూపింది. అతని ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్ తో స్టైలింగ్, అతని పాత్ర కథనంలోపవర్ ఫుల్ గా ఉంటుందని సూచిస్తుంది.
ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్-ప్రొడక్షన్ పనులు చివరి దశలో వున్నాయి. కాంతా గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట్ వాచ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది.



## ఆసక్తి రేకెత్తించేలా 'యముడు' కొత్త పోస్టర్

ప్రస్తుతం మైథలాజికల్ టచ్ ఉన్న చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్లు అవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జగన్నాధ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం 'యముడు'. ధర్మో రక్షతి రక్షితః అనే ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు.

ఇది వరకు రిలీజ్ చేసిన 'యముడు' టైటిల్ పోస్టర్, దీపావళి స్పెషల్‌గా రిలీజ్ చేసిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా మరో పవర్ ఫుల్ పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో యుముడి రూపంలో జగదీష్ అందరినీ భయపెట్టించేశారు. వెనకాల ఉన్న మహిషాకారం, యముడి చేతికి ఉన్న సంకెళ్లు ఇలా అన్నీ కూడా గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయి.

హీరోయిన్‌ను యమపాశంతో కట్టి పడేసిన తీరు, యముడి ఆహార్యంలో హీరో కనిపించిన తీరు చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే అనేలా ఉన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో చిత్రయూనిట్ బిజీగా ఉంది. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



## హిట్3 లో స్టారీతో కనెక్షన్ వుండే చాలా ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ చేశాను

### సినిమా ఆడియన్స్ కి చాలా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: హీరోయిన్ శ్రీనిధి శెట్టి

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. HIT: The 3rd Case మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీనిధి శెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాలో మీ క్యారెక్టరైజేషన్ ఎలా ఉండబోతుంది?**
-ఇందులో మృదుల అనే పాత్రలో కనిపిస్తాను. అర్జున్ సర్కార్ క్యారెక్టర్ ఎలా ఉంటుందో మీరు టీజర్ ట్రైలర్ లో ఆల్రెడీ చూశారు. ఇంటెన్స్ వైలెన్స్ తో కూడిన క్యారెక్టర్ అది. వైలెన్స్ తో పాటు ఆ క్యారెక్టర్ లో చాలా యాంగిల్స్ ఉంటాయి. అర్జున్ సర్కార్ కి డిఫరెంట్ గా ఉండే క్యారెక్టర్ మృదుల. అర్జున్ సర్కార్ మృదుల మాట తప్పితే ఇంకెవరి మాట కేర్ చేయరు. మృదుల ఇండిపెండెంట్ క్యారెక్టర్. ఆ క్యారెక్టర్ లో కొన్ని లేయర్స్ ఉన్నాయి. చాలా ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ అది. మీరు సినిమా చూస్తున్నప్పుడే పూర్తిగా తెలుసుకోవాలి.

**ఈ కథలో మీ పాత్రకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుంది?**
-నిజానికి ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్స్ లో హీరోయిన్ పాత్రకు అంత ప్రాధాన్యత ఉండదు. కానీ డైరెక్టర్ శైలేష్ కొలను బ్రిలియంట్ రైటర్. మీరు హిట్, హిట్ 2 సినిమాలు గమనిస్తే ఒక్కొక్క సినిమాకి హీరోయిన్ క్యారెక్టర్జేషన్లో చాలా ఇంపార్టెన్స్ పెరిగి ఉంటుంది. కథలో హీరోయిన్ క్యారెక్టర్ కూడా బ్లెండ్ అయి ఉంటుంది. హిట్ 3 లో కూడా హీరోయిన్ క్యారెక్టర్ ని ఇంకా బెటర్ చేశారు. కథలో చాలా మంచి కనెక్షన్ ఉంటుంది. కథలో ఎంత ఇంపార్టెంట్ ఉందో సినిమా చూస్తున్నప్పుడు మీకే తెలుస్తుంది

**నాని గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
-నాని గారి సినిమాలన్నీ చూశాను. నేచురల్ పెర్ఫార్మర్. ఆయన చాలా గ్రౌండెడ్ గా ఉంటారు. ఆయనతో వర్క్ చేయడం వెరీ వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. చాలా కంఫర్ట్ ఇచ్చారు. అలాంటి కంఫర్ట్ జోన్ ఇస్తే పెర్ఫార్మన్స్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది.

**ఈ సినిమాకి మీరే డబ్బింగ్ చెప్పారని విన్నాం?**
-అవును. చాలా ఇష్టంగా నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్పాను. ఆల్రెడీ నా క్యారెక్టర్ కోసం ఒక డబ్బింగ్ ఆర్టిస్ట్ తో డబ్బింగ్ చెప్పించారు. అయితే డైరెక్టర్ గారిని నేను రిక్వెస్ట్ చేశాను. నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్తానని అడిగాను. డబ్బింగ్ చెప్పాను. నా వాయిస్ డైరెక్టర్ గారికి నచ్చింది. నేను చేసిన ఫస్ట్ తెలుగు సినిమాకి నా వాయిస్ ఉండడం చాలా ఆనందంగా అనిపించింది. ఓ కన్నడ అమ్మాయిలా కాకుండా తెలుగు అమ్మాయిలానే డబ్బింగ్ చెప్పాను.

**ఇది మీరు తెలుగులో చేస్తున్న మొదటి సినిమా. తొలి సినిమాకి ఏ సర్టిఫికెట్ రావడం ఎలా అనిపిస్తుంది?**
-నేను కథవిన్నప్పుడే చాలా వైలెన్స్ యాక్షన్ ఉందనిపించింది. నిజానికి ఈ స్టోరీ కి అలాంటి వైలెన్స్ యాక్షన్ కావాలి. ఈ సినిమా జోనర్ అటువంటిది.

- కేజీఎఫ్ లో కూడా వైలెన్స్ ఉంది. అయితే అది డిఫరెంట్ వరల్డ్. హిట్ 3 డిఫరెంట్ వరల్డ్.

-నేను దాదాపుగా వైలెన్స్ ఉన్న సినిమాలే చేశాను. కే జి ఎఫ్ డైలాగ్ లో చెప్పినట్టు 'వైలెన్స్ ఐ డోంట్ లైక్, బట్ వైలెన్స్ లైక్స్ మీ (నవ్వుతూ)

**డైరెక్టర్ శిలేష్ కొలను గురించి ?**
-నాకు ఇలాంటి ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ యాక్షన్ డ్రామా చేయడం నాకు ఫస్ట్ టైం. డైరెక్టర్ గారు చాలా సపోర్ట్ చేశారు. ప్రతిదీ వివరంగా ఎక్స్ప్లయిన్ చేసేవారు. నాకు అన్ని నేర్పించారు. ఆయన చాలా మంచి ప్లానింగ్ తో షూట్ చేస్తారు. ఆయన భవిష్యత్తులో అద్భుతమైన సినిమాలు చేసి మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను.

**మిక్కీ జే మేయర్ మ్యూజిక్ గురించి ?**
-మిక్కీ జే మేయర్ గారు అద్భుతమైన మ్యూజిక్ చేశారు. ఇలాంటి థ్రిల్లర్ చేయడం ఆయన కూడా కొత్త. ద బెస్ట్ మ్యూజిక్ ఇచ్చారు. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా థ్రిల్లింగ్ గా ఉంటుంది. ఫస్ట్ సాంగ్ ప్రేమ వెల్లువ చాలా అద్భుతమైన హిట్ అయింది. అలాగే అనిరుద్ పాడిన పాట కూడా సూపర్ హిట్ అయింది

-డిఓపి షాను గారు బ్రిలియంట్ విజువల్స్ ఇచ్చారు. మిగతా టెక్నికల్ టీం అందరు కూడా ద బెస్ట్ వర్క్ ఇచ్చారు. టెక్నికల్ గా సినిమా టాప్ నాచ్ ఉంటుంది.

**కే జి ఎఫ్ 3 లో మీరు కనిపిస్తారా?**
-కే జి ఎఫ్ 3 లో నేను ఉన్నానా లేదా అనేది వెయిట్ అండ్ వాచ్. (నవ్వుతూ)

**మీరు రామాయణంలో సీత క్యారెక్టర్ ని రిజెక్ట్ చేశారని విన్నాం?**
-నిజానికి ఈ విషయంలో మీకు వివరణ ఇవ్వాలి. మీడియాలో దీనిపై మిస్ కమ్యూనికేషన్ ఉంది. నేను సీత క్యారెక్టర్ కోసం ఆడిషన్ ఇచ్చాను. అదొక్కటే నిజం. ఆ తర్వాత వాళ్ళు నుంచి నాకు ఎలాంటి కాల్ రాలేదు. అసలు అలాంటి క్యారెక్టర్ ని రిజెక్ట్ చేసే అంత పెద్ద యాక్టర్ ని నేను కాదు. నేను ఆడిషన్ ఇచ్చిన మాట మాత్రమే వాస్తవం. ఫైనల్ కాల్ ఆ ఫిలిం మేకర్సే తీసుకున్నారు. ఆ పాత్రకు ఫైనల్ గా సాయి పల్లవిని ఎంపిక చేశారని మీడియా ద్వారానే తెలుసుకున్నాను.

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**
-తెలుసు కదా సినిమా షూటింగ్ జరుగుతుంది.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756

## చల్లగా చిల్ అవుదాం అనుకుంటే..
## ఎక్స్పైర్ డైట్ అయిపోయిన బీర్లు అమ్ముతున్న బార్ అండ్ రెస్టారెంట్..?

– అవాక్కైనా యువకుడు – కోదాడలోని బార్ రెస్టారెంట్‌లో జరిగిన ఘటన

– ప్రజల ప్రాణాలతో చెలగాటం

– చల్లగా చిల్ అవుదామని బార్‌కు వచ్చిన యువకుడికి అనుకొని సంఘటన ఎదురైంది




**కోదాడ ఏప్రిల్ 26 (సాక్ష్యం)** డబ్బులు చెల్లించి బీరు తీసుకున్న యువకుడికి ఎక్స్పరి డేట్ అయిపోయిన బీరును అందించారు కోదాడ పట్టణంలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహకులు. . యువకుడు తెలిపిన వివరాల ప్రకారం... బస్టాండ్ సమీపంలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ కి వెళ్లిడబ్బులు చెల్లించి కింగ్ ఫిషర్ బీర్ తీసుకున్నానని కానీ నిర్వాహకులు నాకు ఎక్స్పైరీ డేట్ అయిపోయిన బీరును ఇచ్చారని తెలిపారు. కొంచెం తాగిన తర్వాత ఈ విషయం గ్రహించానని పేర్కొన్నారు. ఇదే విషయమై నిర్వాహకులను అడిగిన వారు పట్టించుకోకుండా నిర్లక్ష్యము సమాధానం చెబుతున్నారని వాపోయారు. ఇలా ఎక్స్పరి డేట్ అయిపోయిన బీరుని విక్రయిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బార్ అండ్ రెస్టారెంట్లపై పూర్తిస్థాయిలో అధికారుల పరివేక్షణ కొరబడిందని గతంలో కూడా ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఓ రెస్టారెంట్లో బీర్ లో నలకలు పాకురు వచ్చిన అధికారులు కనీసం బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఇప్పుడేమో ఎక్స్పైర్ డేట్ అయిపోయిన బీర్లను దర్జాగా అమ్ముతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంపై పట్టణ ప్రజలు మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ నుండి మహిళలు సత్తా చాటాలి: ఝాన్సీరెడ్డి




**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** పాలకుర్తినియోజకవర్గం,తొర్రూరు మండల,పట్టణ మహిళా నాయకులతో తొర్రూరు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి శనివారం రోజున సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహిళలకు పెద్దపీట వేసిందని,కాంగ్రెస్ పార్టీకి మహిళా శక్తి ఎంతగానో తోడ్పడుతుందని,రాష్ట్రమంతటా మహిళల ఆదరణ కాంగ్రెస్ పార్టీకి ఉందని,కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మహిళలు పోటీపడి ప్రజాసేవ చేస్తూ స్థానిక ఎలక్షన్లలో వారి సత్తా చాటాలని,అదేవిధంగా సాటి మహిళలను చైతన్య పరిచి వారి ఎదుగుదలకు కృషి చేయాలని,ఈ పోటీ ప్రపంచంలో ఎక్కడ తగ్గకుండా మగవారికి దీటుగా మహిళలు కూడా అన్ని అవకాశాలు పొందాలని,అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్లాలని,ఇక్కడ నాయకత్వం వహిస్తున్న శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఒక మహిళ కావడంతో మిమ్మల్ని అందరిని కూడా అన్ని రంగాలలో ప్రోత్సహిస్తుందని,శాసనసభ్యురాలుతో పాటు నేను కూడా మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేసే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి మహిళలకు తగిన గౌరవం అందిస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి లతోపాటు మండలం నుంచి అన్ని గ్రామాల మహిళా పార్టీ అధ్యక్షురాలు,పట్టణంలోని 16 వార్డులకు సంబంధించిన మహిళ కోఆర్డినేటర్లు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మాకుల జాతరలో ఆరోగ్య శిబిరం

వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోమాకుల టెంపుల్ జాతర సందర్భంగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ రవి మాట్లాడుతూ ఈ జాతర ఏ ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రథమ చికిత్స చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయడం జరుగుతుందని వడదెబ్బ తగలకుండా ఓరల్ రిహైడరేషన్ ద్రావణాలు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, ఏ .ఎన్. ఎం.సరళ, శ్రీదేవి, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## జూన్ 12 కంటే ముందే ఏకరూప దుస్తులు పాఠశాలకు చేరాలి

సెక్టోరియల్ అధికారి వెంకటేశం







**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన యూనిఫాం బట్టలను ఈరోజు గ్రామ సమైక్య సంఘాలకు అందజేయడం జరిగిందని జూన్ 12 కంటే ముందుగానే యూనిఫామ్స్ పాఠశాలకు కచ్చితంగా చేరాలని జిల్లా సెక్టోరియల్ అధికారి వెంకటేశం ఆదేశించడం జరిగింది.యూనిఫామ్ దుస్తులను నాణ్యతతో కుట్టాలని ఆదేశించడం జరిగింది. పాఠశాల అభివృద్ధిలో అమ్మ ఆదర్శ పాఠశాల ప్రాముఖ్యతనువివరించడం జరిగిందిఅమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ వెంకటేశం, మండల విద్యాధికారి ఎన్ .శంకర్ ఎ.పి.యం నర్సింలు,మండల సమైక్య అధికారులు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో నుంచి
## బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు





**నారాయణఖేడ్ నియోజకవర్గం ఏప్రిల్ 26( సాక్ష్యం న్యూస్ )** శంకరంపేట్ (అ) మండలం కొత్తపేట్ తాజా మాజీ సర్పంచ్ శంకరయ్య మరియు పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీ నుండి మరియు బిజెపి పార్టీ నుండి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని పాలనతో విసిగిపోయి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మెల్యే ని అడిగితే మా ప్రభుత్వంలో దేనికి గ్యారెంటీ లేదు అని చెప్పడంతో ఈ ప్రభుత్వమే గ్యారెంటీ లేదు ఎవరికి గ్యారెంటీ లేదు అని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఈ కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న వీరోచిత పోరాటానికి ఆకర్షితులై గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారిని గులాబీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే గారు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు సుభాష్, పరమేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, సాయిలు, శ్రీనివాస్, సంగయ్య మొగులయ్య రాములు, శంకర్, గోపాల్, ఎల్లయ్య, నర్సింలు, పోచయ్య, రమేష్, సత్యం బీరప్ప, విట్టల్ తదితరులు ఉన్నారు.

### రోజురోజుకు వేసవి శిక్షణా
## శిబిరానికి పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య

ఎన్ శంకర్ మండల విద్యాధికారి





**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాలలో జరుగుచున్న వేసవి ఉచిత శిక్షణాశిబిరానికి క్రమంగా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. విద్యాశాఖ ఆదేశం ప్రకారం వివిధ అంశాలపై శిక్షణా ఇవ్వడం జరుగుతుందని శిక్షణా శిబిరం నిర్వాహకులు గా అన్నపూర్ణ మల్లేశం విజయలక్ష్మి ఉన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ అక్బర్ సిఆర్పిలు రాజేశ్వర్ మల్లేశం మరియు విద్యార్థులు పాల్గొన్నారు


## బిఆర్ఎస్, బిజెపి పార్టీల రాష్ట్ర అధ్యక్షుడిగా బిసిలనే నియమించాలి

– బిసిలను మోసం చేయడానికి కేసీఆర్ ఎత్తులు – బిసి సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ, ఏప్రిల్ 26 : దేశంలోని బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఆయా పార్టీల రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలను నియమించాలని బీసీ సంక్షేమ సంఘం జనగామ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జనగామ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో బీసీ సంక్షేమ సంఘం జనగామ పట్టణ అధ్యక్షుడు జాయ మల్లేష్ కురుమ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ బిజెపి పార్టీలు ఆయా పార్టీల రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలనే నియమించాలని డిమాండ్ చేశారు. బీసీ ప్రజలకు బిఆర్ఎస్ బిజెపిలో చేసిన అభివృద్ధి ఏమి లేదని బీసీలకు రాజ్యాధికారం రాకుండా నిలువరిస్తురని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ ఈనెల 27 తారీఖున వరంగల్లో నిర్వహించనున్న బహిరంగ సభను ఉద్దేశించి టిఆర్ఎస్ పార్టీ 2001వ సంవత్సరంలో ఆవిర్భవించిందని, గత ఐదు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ పార్టీ గా మార్పు చెందిందన్నారు. మరి ఆ పార్టీ నాయకులు తెరాస 25 సంవత్సరాల వేడుకను నిర్వహించుకుంటుందని టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ గా 2022 అక్టోబర్ 6వ తేదీన మారడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పుట్టి 3 సంవత్సరాలైనప్పటికీ 25 సంవత్సరాల వేడుక పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికే సభను ఏర్పాటు చేశారాని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంల కాలంలోనే బీసీ కులగలను చేపట్టి బీసీలకు 42%శాతం రిజర్వేషన్ రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి బిల్లు ప్రవేశపెట్టింది భారత కేంద్ర ప్రభుత్వంకు పంపించడం జరిగిందన్నా రు. బీసీ రిజర్వేషన్ పార్లమెంట్లో ఆమోదం పొందేలా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ప్రతిపక్ష పాత్ర పోషించకుండా ప్రజలను మభ్య పెట్టడానికి ఈ సభ పేరుతో కెసిఆర్ ప్రజల ముందుకు వస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా మాజీ సీఎం కెసిఆర్ తన తప్పులను తెలుసుకొని గతంలో బీసీలకు అన్యాయాన్ని, జరిగిన పొరపాట్లను, నష్టాలను, తప్పుడు పాలసీ విషయాలను బిసి ప్రజలకు తెలియ జేయాల్సిన బాధ్యత కెసిఆర్ పై ఉ ందన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వేస్తున్న ఎత్తులను గమనిస్తున్నా రని, కెసిఆర్ ను నమ్మే పరిస్థితి లేదన్నారు. కెసిఆర్ అధికారం కోల్పోయిన తర్వాత జ్యోతిరావు పూలే విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పెట్టాలని ఇటీవల ఎమ్మెల్సీ కవిత చేస్తున్న నాటకం ప్రజలు ప్రజలు గమనిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు బీసీలను పట్టించుకోకుండా అన్యాయం చేశారన్నారు. కెసిఆర్ నియంత ధోరణిలో వ్యవహరించి యువతకు అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైనా బీసీ సమాజం పట్ల బిఆర్ఎస్, బిజెపి పార్టీల వైఖరిని స్పష్టం చేయాలని, బీసీల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 56% జనాభా ఉన్న బీసీలను నిర్లక్ష్యం చేస్తూ రిజర్వేషన్లలో అన్యాయం చేసి అధికారంలోకి రాకుండా అడ్డుకున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకి ప్రజలు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్ గౌడ్, రజక చైతన్య సంఘం జిల్లా నాయకుడు ఎదునూరి రవీందర్, కొలిపాక రాములు, కురుమ సంఘం నాయకులు దేవర సత్యనారాయణ, యాదవ సంఘం నాయకులు చంద్ర శ్రీనివాస్, కుమ్మరి సంఘం నాయకులు నాంపల్లి అశోక్ , పద్మశాలి సంఘం నాయకులు వల్లాల మల్లేశం, బీసీ సంఘం నాయకులు బత్తిని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మాకులలో బౌసింగ్ బాబా మఠం నిర్మిస్తాం: మాజీ ఎంపీ సీతారాం నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన మాకులా బాలాజీ ఆలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మాకుల జాతరలో గిరిజన సాంప్రదాయాలను కనుమరుగు చేసే కుట్రను ఈ ప్రాంత దొరలు చేస్తున్నారని బిజెపి నాయకులు మాజీ ఎంపీ సీతారాం నాయక్ మండిపడ్డారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలో నిర్వహించే మాకుల జాతరలో ఆయన పాల్గొని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మరిపెడ ప్రభుత్వ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాకుల జాతరను బయట ప్రపంచానికి తెలియజెప్పింది గిరిజనుడు అని, డోర్నకల్ ప్రాంతానికి చెందిన బంజారా బిడ్డ సాధుసంత్ బౌసింగ్ బాబా పశువుల కాపరిగా జీవనం కొనసాగిస్తూ 15 యేళ్ల ప్రాయంలోనే వెంకటేశ్వర స్వామి భక్తుడిగా పూజలు చేస్తూ ఈ ప్రాంతంలో చనిపోతే, వారి తల్లిదండ్రులకు వెంకటేశ్వర స్వామి కలలో కనబడి చెప్పడంతోనే ఇక్కడ జాతర ప్రారంభమైందని అన్నారు.సింధు నాగరికత కాలం నుండి గిరిజనుల ఉనికి మనుగడ సంస్కృతి సంప్రదాయాలు ఉన్నాయని, గోల్కొండ,నైజాం నవాబులు గిరిజనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పర్వానా జారీ చేశారని, శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి హాతిరాం బాబా ఉనికి ఉందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక బంజారా బిడ్డ హతిరం బాబా అని గుర్తించారని అన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు అందరూ బంజారాలై అయినప్పటికీ, గిరిజన సాంప్రదాయాలను విస్మరిస్తున్నారని,నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని,దొరల ప్రాబల్యానికి గురిఐ వారి సాంప్రదాయాలను కొనసాగిస్తున్నారని అన్నారు. మాకుల బాలాజీ ఆలయంలో వెంకటేశ్వర స్వామిని పూజించడానికి బ్రాహ్మణులు ఉండాలని, గిరిజన దేవి దేవతల గుడులు నిర్మించి గిరిజన పూజారులు నియమిస్తే,ఇక్కడికి అధిక సంఖ్యలో వచ్చే గిరిజన బంజారా లు వారి సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పూజలు చేసుకుని సంతృప్తి చెందే అవకాశం ఉంటుందని అన్నారు. కెసిఆర్ ధూప దీప నైవేద్యాలు కల్పిస్తామని చెప్పి ఏమీ చేయలేదని మండిపడ్డారు.త్వరలోనే కమిటీని వేసి మాకుల బాలాజీ ఆలయంలో బావ్ సింగ్ బాబా,హాతిరాం బాబాకు గుడి నిర్మిస్తామని, ఎవరు ఎదురొచ్చినా అడ్డగించిన ఎదుర్కొంటామని అన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవాలపై కామెంట్.. రజతోత్సవాల పేరుతో కెసిఆర్ ఉద్యమకారులను తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడని, టిఆర్ఎస్ పార్టీ పుట్టింది ఎప్పుడు.. బిఆర్ఎస్ పార్టీ పుట్టింది ఎప్పుడు... ఏ పార్టీకి రజతోత్సవాలు చేస్తున్నారు.. జాతీయ పార్టీకా...రాష్ట్ర పార్టీ కా..అనీ ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పని అయిపోయిందని, ప్రమాదం బిఆర్ఎస్ నుండి పొంచి ఉందని అన్నారు. మళ్లీ కల్లబొల్లి మాటలు,కబుర్లు చెప్పి అధికారంలోకి రావడానికి రజతోత్సవ సభ నిర్వహిస్తున్నారని, ఉద్యమ పార్టీగా పుట్టిన టీఆర్ఎస్ ను బి.ఆర్.ఎస్ చేసి తెలంగాణ సెంటిమెంటును పోగొట్టారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్,మండల అధ్యక్షులు కట్టోజు గంగాధర్,టౌన్ అధ్యక్షులు లింగం నాయక్,బిజెపి జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్, పూర్ణచందర్, నందరపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య ఆధ్వర్యంలో
## వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని డాక్టర్ రాజయ్య గారి నివాసంలో రఘునాథ్ పల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన మాజీ రఘునాథ్ పల్లి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పెండ్లి మల్లా రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనె యాదవ రెడ్డి మరియు వారి అనుచరులు తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో శనివారం రోజున బీ ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య వారికి కండువా కప్పి బీ ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ.రాబోవు కాలంలో మీ అందరికీ తగు ప్రాధాన్యత ఇస్తూ, పార్టీలో సముచిత స్థానం కల్పించి కమిటీకి రెప్పలా కాపాడుకుంటాను అని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య వారికి కండువా కప్పి బీ ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ.రాబోవు కాలంలో మీ అందరికీ తగు ప్రాధాన్యత ఇస్తూ, పార్టీలో సముచిత స్థానం కల్పించి కమిటీకి రెప్పలా కాపాడుకుంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పల్లి మండల ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ జన జాతర సభను విజయవంతం చేయాలి

– కెవిపిఎస్ మండల నాయకులు బాణాల ఎల్లయ్య"



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (సాక్ష్యం న్యూస్)** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర సభను విజయవంతం చేయాలని కెవిపిఎస్ మండల నాయకులు బాణాల ఎల్లయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో జన జాతర సభ ఆహ్వాన పత్రాల ను ఆయన ఆవిష్కరించారు. పూలే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి కెవిపిఎస్ కృషి చేస్తుందని తెలిపారు. ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతుల జయప్రదంలో భాగంగా జనం జాతర సభను ఆదివారం మహబూబాద్ పత్తిపాక రోడ్డులోని ఐఎంఏ హాలులో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ, మహబూబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పొలిటికల్ సైన్స్ లెక్చరర్స్ ధర్మారపు ఫిరోజ్ గణేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏర్పుల వీరస్వామి, మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సువర్ణపు సోమయ్య, కేవీపీఎస్ అధ్యక్షులు చీపిరి యాకయ్య, జిల్లా కార్యదర్శి దుద్దెల రామ్మూర్తి, తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఎల్లయ్య వివరించారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సూరబోయిన ఉప్పలయ్య, సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బోడపట్ల రాజశేఖర్, కేవీపీఏఎస్ నాయకులు వడ్లకొండ గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత జన సమితి కార్యకర్త కళ్యాణ్‌ను
## పరామర్శించిన, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్



**హైదరాబాద్, సాక్ష్యం ....**గత 4రోజుల క్రిందట మల్కాజ్గిరి మిర్జాల్ గూడ కమాన్ సమీపంలో బైక్ రాపిడో నడుపుతూ జీవనం సాగిస్తున్న (డిజేఎస్ )దళిత జన సమితి కార్యకర్త గంధం కళ్యాణ్ ను వెనుక నుండి వచ్చిన కారు ఢీకొట్టడంతో కాలుకు గాయం అయ్యింది...కళ్యాణ్ అక్కడికక్కడే కింద పడి అవస్థతో బాధపడుతున్న విషయం తెలుసుకొని దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ వెంటనే తనని మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధికి వెళ్లి అక్కడ ఎస్సైతో సమస్యను చర్చించి ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే స్పందించారాని బొజ్జ రమేష్ పేర్కొన్నారు. మీర్జాల్ గుడ కమాన్ దగ్గర జరిగిన సంఘటన సిసి ఫూటేజ్ లో పరిశీలించి తక్షణమే వాహనం నెంబర్ ద్వారా అతనిని పట్టుకోవడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబమైన గంధం కళ్యాణ్ కు తగిన న్యాయం చేయాలని మల్కాజ్గిరి ఎస్సై కొండల్ ని కోరి తన కుటుంబానికి న్యాయం చేపించడం జరిగిందన్నారు. గాయానికి గురైన అతను దాదాపు 20 రోజులపాటు ఇంట్లో ఉండవలసి వచ్చింది. వాహనం ప్రమాదానికి కారణమైన వ్యక్తి ద్వారా వారితో ఆర్థిక సాయం కూడా ఇప్పించి న్యాయం చేయడం జరిగిందన్నారు. ఆదివారం తన నివాసానికి వెళ్లిన డి జె ఎస్ దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ ఆయనను పరామర్శించి యోగక్షేమలు తెలుసుకొని ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. డీజే ఎస్ తన కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## భూభారతి చట్టం అవగాహన సదస్సులో
## ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భూ భారతి (కొత్త భూ చట్టం) లో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలో గాయత్రి గార్డెన్ లో శనివారం రోజున నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్రీ రిజ్వాన్ భాషా షేక్ ,అడిషనల్ కలెక్టర్ శ్రీ రోహిత్ సింగ్ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ గార్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డిఓ గోపి రామ్ గారు,ఎమ్మార్వో హుస్సేన్ గారు మరియు ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్ , బొట్ల నర్సింగరావు ,శీలం కొండల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మెరుగు బాలరాజ్, నాయకులు సేవల రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బక్క శ్రీనివాస్, దూడల సిద్ధయ్య ,%ష్ట్ర% కరుణాకర్ రెడ్డి,శివరాత్రి కుమార్, తుపాకుల రాములు, సాదం మధుసూదన్, పృథ్వీరాజ్, రఘు, అరవింద్, కృష్ణారెడ్డి, చిక్కుడు వెంకటేష్,మునిగే వెంకటేష్, రవి, బంద్రు సిద్ధులు, గడ్డం రవి, సుధాకర్ వీరమల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు సంఘం నాయకులు ప్రభుత్వ అధికారులు రైతులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# ఆత్మరక్షణలో పాక్ నేతలు

– సింధూజలాల ఒప్పందం రద్దుతో గిలగిల – తట్టుకోలేక పలు రకాలుగ ప్రేలాపనలు

**ఇస్లమాబాద్,ఏప్రిల్26 సాక్ష్యం న్యూస్:** పహల్గాం దాడి వెనుకున్న కీలక సూత్రధాని పాక్‌కు ఝలకిచ్చేందుకు భారత్ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడం ద్వారా దయాది దేశానికి భాతర్ గట్టి షాకే ఇచ్చిం. రాబోయే ముప్పును తలుచుకుని పాక్ రాజకీయ నేతలు మొదలు సామాన్యుల వరకూ ఇప్పుడు వణికి పోతున్నారు. అయినా మేకపోతు గాంభీర్యంతో బీరాలు పలుకుతున్నారు. చిక్కులు తప్పవని చింతిస్తున్నారు. ప్రధాని మోదీ బీహార్‌లో చేసిన ప్రసంగం తరువాత పాక్ నేతలు తమ నోటికి పనిచెప్పడం మొదలెట్టారు. ఉగ్రవాదులను ప్రపంచం అంచులవరకూ వెంటాడి అంతమొందిస్తామని ప్రధాని మోదీ బీహార్‌లో ప్రసంగించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులను, వారికి మద్దతు ఇచ్చే వారిని వపెట్టేది లేదని గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ చర్యలు పాక్‌కు భారీ షాకిచ్చాయనేందుకు సూచనగా అక్కడి పీపీపీ పార్టీ నేత బిలావాట్ భుట్టో జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సింధూ నదీలో నీరు ప్రవహించకపోతే పాక్ ప్రత్యర్థుల రక్తం పారుతుందంటూ బిలావాల్ నోరు పారేసుకున్నారు. సింధూ నాగరికత పరిరక్షకులం తామే అంటూ భారత్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది మాదే. ఎప్పటికీ మాదే. నదిలో నీరైనా పారుతుంది లేదా వారి రక్తమైనా పారుతుంది. పాకిస్థాన్ గానీ అంతర్జాతీయ సమాజం కానీ ఈ యుద్ధ కాంక్షను అస్సలు సహించదు. వేల ఏళ్ల నాటి సింధూ నాగరికతకు తాము వారసులమని మోదీ అంటుంటారు. కానీ ఈ సంస్కృతికి పరిరక్షకులము మేమే. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని అంటూ ఓ ర్యాలీలో ప్రగల్భాలు పకారు. భారత్‌తో ఉద్రిక్తతలు మరింత ముదిరేలా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు. అంతకు మునుపు, పాక్ రక్షణ శాఖ మంత్రి కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్‌ల మధ్య సింధూ, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ఈ ఒప్పందం కురిం. దీని ప్రకారం తూర్పున ఉన్న బియాస్, రావీ, సట్లజ్ నదుల్లోని నీళ్లపై హక్కులు భారత్‌కు, సింధూ నది, ఛెనాబ్, ఝెలమ్ నదుల నీళ్లు పాక్‌కు దక్కాయి. అయితే, పహల్గాం దాడి తరువాత పాక్ తగిన గుణపాఠం చెప్పాలన్న సంకల్పంతో ఉన్న భారత్ ఈ ఒప్పందం అమలును నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించిం. ఈ క్రమంలో సింధూ న నీటిని భారత్ గువన ఉన్న పాక్‌కు విడుదల చేయకపోతే దాయా దేశానికి షాక్

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు విచారణ (సర్వే), నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

– రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

– ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చెయ్యాలి – జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (సాక్ష్యం న్యూస్)** ఇందిరమ్మ ఇండ్ల సర్వే, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మండలాల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సంబంధిత అధికారులు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నేరవేరుస్తోందని పేర్కొన్నారు. మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అలాగే బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబంధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్ లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో సర్వే పక్కా సమాచారం సేకరించాలని, అర్హులైన లబ్ధిదారులు లిస్ట్ సిద్ధం చేయాలని సూచించారు, వెరిఫికేషన్ ఫామ్ ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా పక్కా సమాచారం వ్రాయాలని అన్నారు, ఇందిరమ్మ కమిటీ ప్రకారం కేటాయించిన జాబితా కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ప్రత్యేక అధికారులు సూపర్వైజ్ చెయ్యాలని ప్రతీ రోజూ నివేదికలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తులను పరిశీలించి, యూనిట్స్ ప్రకారం వేరు వేరు గా సిద్ధం చేయాలని సూచించారు, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ ఫీజు చెల్లించిన వారికి ప్రోసిడింగ్ కాపీలు మంజూరు చేయాలని, మిగిలిన వారికి స్వయంగా ఫోన్, చేసి పొడిగించిన ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోనేల చర్యలు తీసుకోవాలన్నారు, ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, గృహ నిర్మాణ పీడీ రాజయ్య, డీఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు,బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, మండలాల ప్రత్యేక్య అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గోకుల్ నగర్ శ్రీ చైతన్య
## ఈ టెక్నో స్కూల్ విద్యార్థులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే బిఎల్ఆర్




**సికింద్రాబాద్, సాక్ష్యం ఏప్రిల్ 26 ....**మల్లాపూర్ గోకుల్ నగర్ లోనీ శ్రీ చైతన్య ఈటెక్నా స్కూల్ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తాము అండగా ఉంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే స్కూల్ ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు సమస్య లేకుండా సామరస్యంగా రెండు కుటుంబాలు చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు రెండు కుటుంబాల మధ్యన నడుస్తున్న కుటుంబ కలహాలతో విద్యార్థుల తల్లి తండ్రులు ఆందోళనలో పడ్డారు. గత కొద్ది కాలంగా ఇద్దరు భాగస్వాముల మధ్య నడుస్తున్న పాఠశాల వ్యవహారం కోర్టు వరకు వెళ్లింది. దీంతో పాఠశాల లో చదివే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అజిత్ రెడ్డి, అజిత్ రెడ్డి బావ రాజేందర్ రెడ్డి లు ఇద్దరు భాగస్వామంతో పాఠశాలను ప్రారంభించారు. ఆ తరువాత ఇద్దరి మధ్య మనస్పర్ధలు రావడంతో అజిత్ రెడ్డి వాట ను రాజేందర్ రెడ్డి కి అమ్ముకొన్నాడు. అజిత్ రెడ్డి కి మొత్తం డబ్బులు ఇవ్వకుండా విజయసాయి ఎడ్యుకేషన్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 146 బై 2014 ఉండగా కొత్తగా విజయసాయి ఎడ్యుకేషన్ సొసైటీ మల్లాపూర్ అని పేరుతో డిఈఓ, ఎంఈఓ లను మిస్ గైడ్ చేస్తూ సొసైటీ పేరును వాడుకుంటూ తమను ఇబ్బంది పెడుతున్నారని బాధితులు ఆరోపించారు. విజయ సాయి ఎడ్యుకేషన్ సొసైటీ మల్లాపూర్ పేరు పెట్టుకొని అధికారులను మిస్ గైడ్ చేస్తున్నారన్నారన్నారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఉండటంతో స్కూల్ ముందు అజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. పాఠశాల వద్ద జరుగుతున్న ఆందోళన తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాఠశాలకు చేరుకొని పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు సర్ది చెప్పారు.

## పహల్గాం దాడితో మాకు సంబంధం లేదు

– మేము ఆ ఘాతుకానికి పాల్పడలేదు – తీవ్రనిరసనలతో నాలుక మడతేసిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్

**శ్రీనగర్,ఏప్రిల్26 సాక్ష్యం న్యూస్:** పహల్గాం దాడిపై కశ్మీర్‌లో నిరసనలు మిన్నంటాయి. టెర్రిస్టుల చర్యలపై ఇప్పుడు స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. తమ పొట్ట కొట్టారని, పచ్చని కాశ్మీర్‌లో చిచ్చు పెట్టారని విమర్శలు చేస్తున్నారు. అమాయక టూరిస్టులను బలితీసుకోవడాన్ని కశ్మీర్ సమాజం ముక్త కంఠంతో ఖండించిం. ఈ నేపథ్యంలో లష్కరే తయ్యిబా అనుబంధంగా కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉగ్రవాద బృందం ' రెసిస్టెన్స్ ఫ్రంట్' ఊహించని యూటర్న్ తీసుకుం. పహల్గాం దాడి తామే చేశామని తొలుత ఘనంగా ప్రకటించిన టీఆర్ఎఫ్.. ఇప్పుడు తమకు ఆ దాడితో ఏమాత్రం సంబంధం లేదంటూ తాజాగా ప్లేటు ఫిరాయించిం. హ్యాకర్ల కారణంగా ఈ ప్రకటన విడుదలైందని, దీని వెనుక భారత సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఉండొచ్చని కూడా పేర్కొం. పహల్గాం దాడిలో మా పాత్ర అసలేమీ లేదు. దీన్ని మాకు ఆపాంచడం తప్పే కాకుండా తొందర పాటు చర్య అవుతుంది. తొ ప్రకటనపై మేము అంతర్గత ముదింపు నిర్వహించాము. మా డిజిటల్ వేదికలపై సైబర్ దాడితో ఈ ప్రకటన వెలువడిందని గుర్తించాము. మా అనుమతి లేకుండా విడుదలైన ప్రకటన ఇ. సైబర్ దాడి ఎలా జరిగిందో తెలుసుకునేందుకు పూర్తిస్థాయి విచారణ ప్రారంభించాము. అయితే, ప్రాథమిక ఆధారాలు మాత్రం భారతీయ సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలవైపు చూపిస్తున్నాయని అంటూ ఓ ప్రకటన విడుదల చేసిం. ఈ వాదనను బలపరిచేందుకు ఓ ఆడియో క్లిప్‌ను కూడా రిలీజ్ చేసిం. పహల్గాంలో 26 మం అమాయక టూరిస్టుల హత్యకు తామే కారణంటూ టీఆర్ఎఫ్ తొలుత గర్వంగా ప్రకటించుకున్న విషయం తెలిసిందే. దీంతో, కశ్మీర్ ప్రజల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి. పాకిస్థాన్‌పై, పాక్ ప్రేరేపిత ఉగ్రమూకలపై స్థానికుల్లో ఆగ్రహం పెల్లుబికిం. 2023లో భారత ప్రభుత్వం టీఆర్ఎఫ్‌ను ఉపా చట్టం కింద ఉగ్రవాద సంస్థగా ప్రకటించిం. చొరబాట్లను ప్రోత్సహించడం, మిలిటెంట్లను చేర్చుకోవడం, పాక్ నుంచి ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారంటూ టీఆర్ఎఫ్‌ను టెర్రరిస్టు సంస్థగా ప్రకటించిం. మరోవైపు, పహల్గాం దాడి తరువాత ప్రపంచదేశాలు భారత్‌కు మద్దతు ప్రకటించాయి. భద్రతా మండలి కూడా ఈ దాడిని ముక్త కంఠంతో ఖండించిం. నింతులకు శిక్ష పడాల్సిందేనంటూ ఓ ప్రకటన విడుదల చేసిం. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ సింధూ నదీ ఒప్పందం నిలుపుదల చేయడంతో పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. రాబోయే నీటి ఎద్దడిని ఎలా తట్టుకోవాలో తెలీక అక్కడి నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. నీటిని ఆపడం యుద్ధ చర్యగా పరిగణిస్తామని చెబుతున్నారు.

## ధర్మరక్షణ మన శ్వాస కావాలి! (ఆధ్యాత్మికం చింతన)

**తిరుమల,ఏప్రిల్26 సాక్ష్యం న్యూస్:** ధర్మోరక్షతి రక్షితః అన్నారు. అంటే ధర్మాన్ని మనం రక్షిస్తేనే ..ధర్మం మనలను రక్షిస్తుం. ధర్మ రోణ అన్న నిత్యం అలవాటు కావాలి. ఆచరణలోకి తేవాలి. అప్పుడు మనం కాల ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా ధర్మం చేత కాపాడబడతాం. అందుకే ధర్మోరక్షతి రక్షితః అన్నారు.ప్రజల్లో ధర్మం పట్ల అనురక్తి కపెరగా. నిత్యం స్వార్థ చింతనే కాకుండా ధర్మ చింతన చేయడం అలవాటు చేసుకోవా. ఏది ధర్మమో అది ఆచరణకు పూనుకోవాలి. అందరూ ఆలోచించి అమలు చేసుకోవాల్సిన కార్యం. ఇది కయుగం. యుగధర్మం ప్రకారం మూడు భాగాలు అధర్మం. ఒక భాగం ధర్మం. ధర్మాధర్మ విచక్షణ కలవారెవరైనా లౌకిక వ్యవహార సరళిని పరిశీలిస్తే యుగ ధర్మ ప్రభావం స్పష్టంగా కనపడుతుం. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మపక్షపాతియైన భగవంతుడు మనను కాపాడుతాడు. భగవంతుడు సత్పురుష పక్షపాతి కావున సత్సాంగత్యము చేసిన మనను కూడా రక్షిస్తాడు. దాని వలన మనకు కలిగే లాభం.. అనంతం, అపరిమితం. అంటే సత్సాంగత్యం మాత్రమే మనలను కష్టాల నుంచి కాపాడుతుం. ఇలాంటి సందర్భంలో.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనే మాట స్ఫురిస్తుం. 'ధర్మాన్ని నెలకొల్పడానికి ప్రతియుగంలో అవతరిస్తాను' అన్న భగవద్వాక్యం ప్రకారం.. ధర్మమే జయించగలదు.అందుకే మన పెద్దలు అందుకే మన పెద్దలు సత్సాంగత్యం అవసరమని చెప్పారు. సత్సాంగత్యం వల్ల మానవుడు పొందవలసిన సకల శుభాలూ పొందగలడు. వ్యక్తులు సంస్కరింప బడితే సమాజం బాగుపడుతుం. అప్పుడు దేశం సుఖశాంతులతో వర్ధిల్లుతుంది.సత్పురుషులైన సప్తర్షులను కలవడం వలనే బోయవాడు వాల్మీకిగా మారి ప్రపంచప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్య రచన చేయగగాడు. నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడం వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది. పూలలో దాగుండే కొన్ని చిన్న కీటకాలు ఆ పరమేశ్వరుని శిరోభాగమును చేరగలుగుతున్నాయి.నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడం వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది. పూలలో దాగుండే కొన్ని చిన్న కీటకాలు ఆ పరమేశ్వరుని శిరోభాగమును చేరగలుగుతున్నాయి. కాబట్టి, మానవులు సత్సాంగత్యం ద్వారా సత్ఫలితాలు పొందగలరని గుర్తుంచుకోవాలి. మంచి పనులు చేయడంతో పాటు, మంచి వ్యక్తులతో సావాసం చేస్తేనే మన మంచికి సార్థకత ఉంటుంది.

## భక్తులకు సేవ చేసేందుకే మా ప్రయత్నం

- శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు
- భక్తులు సహకరించాలి
- శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు పద్మశ్రీ



**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 26 సాక్ష్యం న్యూస్:** శ్రీ లక్ష్మీ గణపతి ఆలయానికి వచ్చే భక్తులకు సేవ చేయడమే తమ లక్ష్యమని లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు పద్మశ్రీ అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజన్న గారి సత్యం సతీమణి లక్ష్మి మాట్లాడుతూ కామారెడ్డి కొత్త బస్టాండ్ ముందుగల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాన్ని నా భర్త రాజన్న గారీ సత్యనారాయణ హెూటల్ సత్యం 30 సంవత్సరాల క్రితం వరంగల్ రామప్ప ప్రాంతం నుండి లక్ష్మీ గణపతి సమేత విగ్రహాన్ని తీసుకువచ్చి కామారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద గల హెూటల్ మధ్యలో ప్రతిష్ఠించడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో వ్యాయా ప్రయోసాలకు ఓర్చి ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ ఇంతవరకు తీసుకువచ్చామన్నారు నా భర్త హెూటల్ సత్యం ఉన్న సమయంలో మొదటగా ఆయననే పూజలు నిర్వహించేవారు ఆ తర్వాత రోడ్డు వెడల్పులో హెూటల్ వెనకకు వెళ్లడంతో గుడి ముందురావడం జరిగింది దీంతో గుడి చుట్టూ ప్రహరీ గోడ లేక గుడి వద్ద అపరిశుభ్రత ఏర్పడడంతో నా భర్త మనోవేదనకు గురై వెంటనే తన సొంత డబ్బులతో కుటుంబ సభ్యులందరం కలిసి గుడిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు గుడి నిర్మాణ సమయంలో భక్తులు సహాయ సహకారాలు చేశారు వారి సహాయాన్ని మేము ఎప్పటికీ మర్చిపోమన్నారు అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుడిలో పూజలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు ఈ మధ్యకాలంలో కొందరు గుడి పై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రచారం చేయడంతో ప్రస్తుతం గుడికి ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ ఆధ్వర్యంలో గుడి నిర్వహణ కొనసాగుతుందని భక్తులు ఎవరైనా గుడి అభివృద్ధి కోసం సహకరిస్తామంటే వారికి ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతామన్నారు నా భర్త ఆశయాన్ని కొనసాగించడం కోసమే ఈ మా ప్రయత్నం అని ఆమె పేర్కొన్నారు

## రాజీవ్ యువవికాసం దరఖాస్తులు
## ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాలి

– ఎంపీడీఓ ప్రభాకర్ చారీ

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్26 సాక్ష్యం న్యూస్:** నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నవారి యొక్క దరఖాస్తు ఫారాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇప్పటివరకు ఇవ్వని వారు వారి యొక్క దరఖాస్తు ఫారాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ ప్రభాకర్ చారీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా మండలంలో మొత్తం 1381 దరఖాస్తులు రాగ ఇప్పటివరకు 969 మంది దరఖాస్తుదారులు మాత్రమే ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించారని,మిగతా వారు కూడా సోమవారం వరకు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు.